నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 23-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 245 పేజీలు:6 వెల: రూ.1/-

గోల్కొండలో మొదలైన బోనాల వేడుక.. పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

హైదరాబాద్, జూన్ 22:: గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాలు గురువారం ప్రారంభమయ్యాయి. బోనాలలో పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల తొలి రోజున తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. లంగర్ హౌస్ నుంచి రథం, తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయం వరకు కొనసాగింది. ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకుల ఇంట్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పండుగల్లో ఒకటైన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు.

బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. 2014 నుంచి 2022 వరకు బోనాల నిర్వణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78.15 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులను ప్రతీ సంవత్సరం 3,033 ఆలయాలకు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. బోనాల పండుగకు ముందు తొలకరి పలకరింపు శుభసూచకంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.15కోట్లను కేటాయించిందన్నారు. దేవాయదాశాఖ పరిధిలోని ఆలయాలతో పాటు పరిధిలోని లేని ఆలయాలకు సైతం ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు.

జో బైడెన్‌తో ప్రధాని మోదీ భేటీ, రక్షణ రంగంలో కీలక ఒప్పందాలు

న్యూఢిల్లీ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రక్షణ సహకారంపై చర్చించారు. భారత్–అమెరికా రక్షణ సహకారంలో భాగంగా స్ట్రైకర్ సాయుధ వాహనంహోవిట్జర్‌లు, ఓఖి–9 రిపర్ డ్రోన్లు, ఉఇ–ఈ414 ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ల తయారీకి సాంకేతికత సహకారం, ఓ777ని కూడా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు ఢిల్లీ, వాషింగ్టన్ అధికారులు తెలిపారు. ఢిల్లీ, వాషింగ్టన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..స్ట్రైకర్, ఓ777 లైట్ వెయిట్ హోవిట్జర్ అప్‌గ్రేడేషన్‌పై తుది నిర్ణయం జూ అందించే షరతులపై ఆధారపడి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో రక్షణవ్యవస్థకు సంబంధించిన పరికరాల ఒప్పందం ముఖ్యమైనదికాగా..భారత్‌లో 2.7 బిలియన్ డాలర్ల చిప్ ప్లాంట్ కోసం మైక్రోన్‌తో ఒప్పందం, క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి పలు కీలక అంశాలపై ఈ పర్యటనలో ఒప్పందాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు.జనరల్ డైనమిక్స్ ల్యాండ్ సిస్టమ్స్‌తో తయారు చేయబడిన స్ట్రైకర్ అనేది ఎనిమిది చక్రాల ఎ–హల్ సాయుధ పదాతిదళ వాహనం. ఈ స్ట్రైకర్‌లో 30 ఎఎ ఫిరంగి, 105 ఎఎ మొబైల్ గన్‌తో ఆయుధాలు ఉంటాయి. దీనిని ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబాన్‌లను ఎదుర్కోవడానికి జూ సైన్యం వినియోగించింది. యూఎస్ దీనిని భారత్ అందిస్తోంది. ఆత్మ నిర్భర్‌లో భాగంగా భారత్ దీనిని స్వదేశీ తయారీపై ఆసక్తి చూపుతోంది.

ఉద్విగ్న ఘట్టం.. కొవ్వొత్తుల వెలుగులతో అమరులకు నివాళులు..

హైదరాబాద్, జూన్ 22::: తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకొనేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కొవ్వొత్తుల వెలుగులతో సీఎం కేసీఆర్, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. అమరుల నివాళి గీతంతో నివాళులర్పించారు. సభలో 10 వేల మంది క్యాండిల్ లైట్ ప్రదర్శిస్తూ అమరులకు నివాళులర్పించారు. అనంతరం ఎంపిక చేసిన ఆరుగురు అమరవీరుల కుటుంబాలను కేసీఆర్ సత్కరించారు.

నేటి కందం– నేటికి అందం

కం॥ ఘనతరమైన ఒలంపిక్
దినమున దొశమ్ములూని దిథిభవయమల్
జనబాహుళ్యమ్ముకయుగ
నని భర సాధ్వీమణి నాట లాడుంగవవెన్॥

(జూన్ 23 ఒలంపిక్ దినం
June 23 Olympic Day..)

–రాధశ్రీ
సెల్:9494481210

జై తెలంగాణ.. అమరవీరుల స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, జూన్ 22:: తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకొనేలా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. మొదటగా పోలీసులు అమరవీరులకు గన్ సెల్యూట్ నిర్వహించారు. ఆ తర్వాత అమరవీరులకు సీఎం కేసీఆర్, మంత్రులు, ఇతర ప్రజాప్రతి నిధులు నివాళులర్పించారు. ఆ తర్వాత తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసి, అమర జ్యోతిని సీఎం ప్రారంభించారు. అనంతరం అమరవీరులపై ప్రదర్శించిన ప్రదర్శనను సీఎం కేసీఆర్, ప్రజాప్రతినిధులు, అధికారులు తిలకించారు.అమరుల స్మారక కేంద్రంలో విశాలమైన సభా మందిరం, ఉద్యమ ప్రస్థాన చిత్ర ప్రదర్శన కోసం థియేటర్, ఉద్యమ ప్రస్థానాన్ని వివరించే ఫోటో గ్యాలరీ, ఉద్యమ చరిత్రకు సంబంధించిన గ్రంథాలయం, పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేశారు.

మరికాసేపట్లో సభావేదికపైకి సీఎం కేసీఆర్ చేరుకోనున్నారు. అమరులకు నివాళిగా గేయాలను ఆలపించనున్నారు. సభలో 10 వేల మంది క్యాండిల్ లైట్స్ ప్రదర్శిస్తూ అమరులకు నివాళులర్పిస్తారు. అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించనున్నారు. ఎంపికచేసిన ఆరుగురు అమరుల కుటుంబాలను సన్మానిస్తారు. అలాగే, లేజర్, 800 డ్రోన్లతో షో నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మూడున్నర ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 150 అడుగుల ఎత్తులో అమరుల స్మారకం ఏర్పాటు చేశారు. రూ. 178 కోట్ల వ్యయంతో పూర్తిగా స్టెయిన్ లెస్ స్టీల్‌తో ప్రమిద, దీపం ఆకృతిలో స్మారకాన్ని నిర్మించారు. ప్రజ్వలన దీపం నమూనాను కళాకారుడు రమణారెడ్డి రూపొందించారు. మొదటి 2 బేస్‌మెంట్లలో 2.14 లక్షల చదరపు అడుగుల్లో పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రదర్శనల కోసం స్థలం కేటాయించారు. మొదటి అంతస్తులో అమరుల ఫోటో గ్యాలరీ, మినీ థియేటర్, రెండో అంతస్తులో 500 మంది కూర్చునేలా కన్వెన్షన్ సెంటర్, మూడో అంతస్తులో చుట్టూ అద్దాలతో అద్దాల పైకప్పు నిర్మించారు.

ఎన్నికల్లో గెలిపిస్తే సంగారెడ్డి నుంచి హయత్‌నగర్ మెట్రో వస్తుంది : సీఎం కేసీఆర్

సంగారెడ్డి, జూన్ 22: (నేటినిజం ప్రతినిధి): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే సంగారెడ్డి టూ హయత్‌నగర్ మెట్రోకు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'తెలంగాణ రాష్ట్రం కాకముందు ఈ జిల్లాల్లో మంత్రిగా పని చేస్తూ పటాన్‌చెరుకు వచ్చాను. ఇక్కడే సంగారెడ్డి అతిథిగృహంలో ఉంటూ పటాన్‌చెరులో గల్లీగల్లీ పాదయాత్ర చేశాను. సమస్యలన్నీ ఇంచుమించు సమస్యలన్నీ తెలుసు. మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరు ముందుకుదూసుకెళ్తున్నది. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడి వరకు మెట్రోరైలు రావాలని కోరారు.

అందరికీ ఒకటే మాట చెబుతున్నా. రాష్ట్రం ఏర్పడే క్రమంలో అనేకమైనటువంటి అపవాదులు, అనేకమైన అపోహలు, అనుమానాలు కలిగించారు. తెలంగాణ చిమ్మని చీకటవుతుంది.. కరెంటు రానే రాదన్నారు. పటాన్‌చెరులో అప్పుడు పరిశ్రమల వారు కరెంటు కావాలని నమ్మెలు చేసేవారు. ఇవాళ మూడుషిఫ్టుల్లో పరిశ్రమలు నడుస్తున్నయ్. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో పరిశ్రమలకు 24గంటల కరెంటు ఇస్తున్నాం. ఎన్ని కష్టాలు, నష్టాలకోర్చి పరిశ్రమలు, డొమెస్టిక్, గృహాలకు, కమర్షియల్, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ. ఇంటింటికీ నల్లాపెట్టి నీళ్లిచ్చే రాష్ట్రం తెలంగాణ. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నెంబర్ వన్ తెలంగాణ. ఎందుకు కొరగాకుండాపోతారని ఎవరైతే శాపాలు పెట్టారో వారిని మించిపో.. 3.17లక్షలతో పర్‌క్యాపిటా ఇన్‌కంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నాం' అన్నారు.

వ్యక్తిగతంగా వాగ్ధానం చేస్తున్నా..

'ఈ ప్రగతి అంతా మీ అందరి ప్రేమ, మద్దతు, కార్మికుల కృషి, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల కృషితో ఇదంతా సాధించాం. మెట్రోరైల్ సంగారెడ్డికి రావాలంటున్నారు. తప్పనిసరిగా రావాలి. ఇటీవల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గానికి వెళితే.. మహేశ్వరానికి మెట్రో రావాలని కోరారు. అక్కడే ఆ సభలోనే నేను చెప్పాను. హైదరాబాద్ సిటీలో అత్యధికంగా ట్రాఫిక్ ఉండే కారిడర్ పటాన్‌చెరు నుంచి దిల్‌సుఖ్‌నగర్. పటాన్‌చెరువు నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోరావాల్సి ఉంది. మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే మెట్రో తప్పకుండా వస్తుంది. మళ్లీ వచ్చే ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశంలో పటాన్‌చెరు నుంచి హయత్‌నగర్ మెట్రోరైలుకు మంజూరు ఇప్పిస్తానని వ్యక్తిగతంగా వాగ్ధానం చేస్తున్నాను. మహిపాల్‌రెడ్డి పారిశ్రామిక ప్రాంతానికి ప్రత్యేకంగా పాలిటెక్నిక్ కావాలని అడిగారు. ఇవాళనే మంజూరు చేస్తూ జీవో జారీ చేస్తాం. ఈ ప్రాంతంలో విపరీతమై నటువంటి కాలనీలు వస్తున్నయ్. ఇప్పుడే కొల్లూరులో 17వేలపైచిలుకు డబుల్ రూం ఇండ్లకు ప్రారంభోత్సవం చేశాం. పటాన్‌చెరువుకు 2వేల ఇండ్లు కేటాయిస్తున్నాం' అన్నారు.

ఐటీ కంపెనీలు వచ్చే ఏర్పాట్లు..

'పటాన్‌చెరువులు పరిశ్రమలు బాగా నడుస్తున్నయ్. ఒక కండ్ల అద్దాలు తయారు చేసే.. మెడికల్ డివైజెస్ పార్క్ వస్తే.. ఆ ఒక్క పార్కులో 15వేల మంది పని చేస్తున్నారని చెప్పడం సంతోషమనిపిస్తుంది. పటాన్‌చెరు ఇంకా అభివృద్ధి చెప్పాలి. ఇక్కడ ఐటీ ఇండస్ట్రీని మంత్రి కేటీఆర్‌ను పంపిస్తాను. త్వరలో ఐటీ కంపెనీలు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. భూపాల్‌రెడ్డి పదేపదే కోరుతున్నారు. రామసముద్రం చెరువు సుందరీకరించి గొప్పగా చేయాలని కోరుతున్నారు.

ఇరిగేషన్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయాలని హరీశ్‌రావుకు సూచిస్తున్నా. సిద్దిపేట కోమటిచెరువు తరహాలో అభివృద్ధి చేస్తాం. కాలనీలు వచ్చిన వెంటనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాదు. అదనంగా సహాయం కావాలని ఎమ్మెల్యే కోరుతున్నారు.

మూడు మున్సిపాలిటీలకు రూ.30కోట్ల నిధులు, మూడు డివిజన్లకు రూ.30కోట్లు కేటాయిస్తున్నాం.

55 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా అభివృద్ధి కోసం సీఎం ఫండ్ నుంచి రూ.15లక్షలు మంజూరు చేస్తున్నాం. ఎప్పటి నుంచే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారు. త్వరలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం.

మాజీ సీఎన్ రాజీవ్‌శర్మకు నేను ధన్యవాదాలు చెప్పాలి. పదవీ విరమణ చేశాక నా కోరిక మేరకు పొల్యూషన్ బోర్డ్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈ ప్రాంతంలో పొల్యూషన్ రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడ సూపర్ స్పెషల్ హాస్పిటల్ వచ్చేలా రాజీవ్ శర్మ చొరవ చూపారు. మనం కడుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు భాం

ుత్‌లో ఎక్కడా ఉండవ్. మంచినీళ్ల సరఫరా ఎక్కడా కనిపించదు. అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొని రాష్ట్రంలో నీళ్ల కరువు లేకుండా మటుమాయం చేసుకున్నాం. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాల్సి ఉంది' అని కేసీఆర్ పేర్కొన్నారు.

అస్సాం రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు

అస్సాం జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అస్సాం రాష్ట్రాన్ని వరదలు ముంచెతుతున్నాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. భారీ వర్షాలకు పోటెత్తిన వరద కారణంగా రాష్ట్రం అతలాకుతలమవుతోంది. సుమారు 20 జిల్లాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. ఎక్కడికక్కడ రోడ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షానికి నదులు పొంగి పొర్లుతున్నాయి. పలు నదులు ఉగ్రరూపం దాల్చి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. 20 జిల్లాల్లో దాదాపు 1.20 లక్షల మంది వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది.అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ ప్రకారం.. అస్సాం సహా పొరుగు దేశమైన భూటాన్ లో కుండపోత వర్షం కురుస్తోంది. దీంతో అనేక నదులు పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో బజలి, బక్సా, బార్పేట, బిశ్వనాథ్, చిరాంగ్, దర్రాంగ్, ధేమాజీ, ధుబ్రి, దిబ్రూఘర్, గోలాఘాట్, హోజాయ్, కమ్రూప్, కోక్రాఝర్, లఖింపూర్, నాగావ్, నల్బరి, సోనిత్ పూర్, తముల్ పూర్, ఉడల్ గురి జిల్లాల్లోని 45 రెవెన్యూ గ్రామాల పరిధి గల 780 గ్రామాలు ముంపునకు గురయ్యాయి.నల్బరీ జిల్లాలో 44,707 మంది, బక్సాలో 26,571 మంది, లఖింపూర్ లో 25,096 మంది, తముల్ పూర్ లో 15,610 మంది, బార్ పేట జిల్లాలో 3,840 మంది ప్రజలు ప్రభావితులయ్యారు. మరోవైపు వరదల కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 1.07 లక్షల పెంపుడు జంతువులు, కోళ్లు కూడా దెబ్బతిన్నాయి. వరద కారణంగా రాష్ట్రంలో బుధవారం నాలుగు కట్టలు, 72 రోడ్లు, 7 వంతెనలు దెబ్బతిన్నాయి.మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ (ఔఆఖీఈ), ఎస్డీఆర్ఎఫ్ (ాఆఖీఈ), ఫైర్, ఎమర్జెన్సీ సర్వీసెస్ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో 14 సహాయక శిబిరాలు, 17 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బక్సా, ధుబ్రి, కోక్రాఝర్, నల్బారి, తముల్పూర్ జిల్లాల్లోని సహాయ శిబిరాల్లో సుమారు 2,091 మంది ప్రజలు తలదాచుకుంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించాయి రుతుపవనాలు

హైదరాబాద్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ కు హైదరాబాద్ వాతావరణ కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయని తెలిపింది. ఖమ్మం వరకు రుతుపవనాలు ప్రవేశించాయని వెల్లడించింది. రాగల మూడ్రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించనున్నాయని పేర్కొంది. దీంతో రాగల 3 రోజులు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.గత కొద్ది రోజులుగా తీవ్ర వడగాలులతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగించే కబురే వాతావరణ శాఖ అందించింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లో కురిసిన వర్షంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. దీంతో హైదరాబాదీలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు అన్నదాతలు కూడా తొలకరి జల్లుల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. త్వరలోనే వారి ఎదురుచూపులకు ఫలితం దక్కేలా వాతావరణ శాఖ తీపి కబురే చెప్పింది. తాజా న్యూస్‌తో నాగలి పట్టేందుకు కర్షకులు సన్నద్ధమవుతున్నారు.

రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్

రంగారెడ్డి జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రంగారెడ్డి జిల్లా కొండకల్ వద్ద నిర్మించిన మేధా గ్రూప్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం ప్రారంభించారు. దేశంలోనే పెద్ద రైల్వేకోచ్ ఫ్యాక్టరీని రూ.1000కోట్లతో మేధా గ్రూప్ నిర్మించింది. ఫ్యాక్టరీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2200 మందికి ఉపాధి లభించనున్నది. రైల్ కోచ్‌ల తయారీ, ఎగుమతులకు కేంద్రంగా నిలువనున్నది. కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన అనంతరం సీఎ కేసీఆర్ కర్మాగారంలో మిషన్లను పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్వాహకులు వాటి పనితీరును సీఎంకు వివరించారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, మేధా ఎండీ కశ్యప్‌రెడ్డి ఉన్నారు.

అమరులను పూజిస్తాం.. అవమానించే సంస్కృతి మాది కాదు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, జూన్ 22:: తెలంగాణ అమరవీరులను అవమానించే సంస్కృతి మాది కాదు.. పూజించే సంస్కృతి మాది అని భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాహిత్య సభలో కవిత పాల్గొని ప్రసంగించారు.

తెలంగాణ చరిత్రలో ఇవాళ సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని కవిత అన్నారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించుకుంటున్నామని చెప్పారు. ఇవాళ కొన్ని పత్రికలు సమైక్య రాష్ట్రంలో అవలంభించిన విధానాలనే నేడు పాటిస్తున్నాయని మండిపడ్డారు. అమరులను తప్పకుండా గౌరవించుకుంటామన్నారు. మన రాష్ట్రం గొప్ప రాష్ట్రం. మనసున్న రాష్ట్రం అని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్న పత్రికల మనసు మారాలని కోరుకుంటున్నట్టు కవిత తెలిపారు. ప్రతి క్షణం ప్రతి రోజు విషం చిమ్ముతునే ఉన్నాయని ధ్వజమెత్తారు. కొన్ని పత్రికలు ఇక్కడ జ్యోతులు కావు అని కవిత విమర్శించారు.

తెలంగాణ సాహిత్యం మీద గంభీరమైన చర్చ జరగాలన్న ఉద్దేశంతో తెలంగాణ సాహిత్య సభలు ఏర్పాటు చేయడం జరిగిందని కవిత తెలిపారు. పిల్లల్లో భాష మీద మక్కువ పెరగాలి. బాల సాహిత్యం ప్రచురణ చేసి స్కూల్ లైబ్రరీలో అందించే ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ చరిత్రను.. భారతదేశ వ్యాప్తంగా తెలియజేస్తాం. తెలంగాణలో బౌద్ధం, జైనం మీద బుక్స్ తీసుకువస్తామన్నారు. పాఠశాలల్లో పిల్లలకు సాహిత్య మీద పట్టు కోసం ప్రత్యేకంగా కార్యక్రమం తీసుకువస్తామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.



సంపూర్ణ ఆరోగ్య ప్రదాతలు మైదాన క్రీడలు..!

(23 జూన్ 'అంతర్జాతీయ ఓలంపిక్ దినం' సందర్భంగా)

23 జూన్ 1894న కెనడా, ఆస్ట్రియ, యుకె, బెల్జియమ్, గ్రీస్, పోర్చుగల్, స్విస్జర్లాండ్, ఉరూగ్వే, వెవెజులా అనబడే తొమ్మిది దేశాల 'నేషనల్ ఓలంపిక్ కమిటీ' సారథ్యంలో "అంతర్జాతీయ ఓలంపిక్ దినోత్సవం" నిర్వహించడం ప్రారంభించారు. వయసు, కులమతాలు, ప్రాంతాలు, లింగ భేదాలు లేకుండా క్రీడల పట్ల ఆసక్తిని, అభిరుచుని పెంపొందించే సదుద్దేశంతో ప్రతి ఏట 23 జూన్ రోజున ప్రపంచ దేశాలన్నీ ఓలంపిక్ దినోత్సవాన్ని పాటించుట జరుగుతున్నది. ప్రతి ఒక్కరు క్రీడల ప్రాముఖ్యతను గ్రహించి శారీరక, మానసిక వికాసం కోసం దైనందిన జీవితంలో అవుట్ డోర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని చూపాలి.

క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం:

శారీరక చురుకుదనం, మానసిక దృఢత్వం వేటలో క్రీడలకు కొంత చోటు ఇవ్వడం ద్వారా వ్యాధినిరోధకశక్తిని పోగుచేసుకోవాలి. అంతర్జాతీయ ఓలంపిక్ కమిటీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఓలంపిక్ దినం-2023 నినాదంగా 'లెటజ్ మువ్' అంశాన్ని తీసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. క్రీడల ద్వారా అంతర్జాతీయ సమైక్యత, మానవాళి ఏకీకరణ, శారీరక క్రియాశీలత, మానసిక పటుత్వం సాధించే వేదికల్లో క్రీడలు అతి ముఖ్యమైనవని గమనించాలి. అంతర్జాతీయ ఆధునిక ఓలంపిక్ కమిటీ తొలి అధ్యక్షుడు 'చార్లెస్ పెరీ డి ఫ్రెడీ'ని నియమించబడడంతో ఆయనను 'ఆధునిక ఓలంపిక్ క్రీడల పితామహుడి'గా పిలుస్తున్నాం.

ఓలంపిక్ డే రన్:

అంతర్జాతీయ క్రీడా సంబరంగా స్ఫూర్తిని కలిగించే ప్రయత్నంలో భాగంగా 23 జూన్ 1987 నుంచి 150 దేశాల జాతీయ ఓలంపిక్ కమిటీలకు చెందిన పురుష, మహిళ, పిల్లల్ని ఒక చోటికి చేర్చే వేదికగా ప్రతి ఏట అంతర్జాతీయ ఓలంపిక్ దినం సందర్భంగా 'ఓలంపిక్ డే రన్' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ఓలంపిక్ దినం వేదికగా క్రీడా, సాంస్కృతిక వేడుకలతో పాటుగా సెమినార్లు నిర్వహించుట జరుగుతుంది. ఓలంపిక్ డే నినాదాలుగా క్రీయాశీలత (మువ్), నేర్చుకోవడం (లెర్న్), కనుగొనుట (డిస్కవరీ) అనబడే 3 ముఖ్య అంశాలు చేర్చబడ్డాయి. 'క్రియాశీలత'లో శారీరక పటుత్వం కలుగుతుంది. 'నేర్చుకోవడం' అనే అంశంలో మానవీయత, అంటువ్యాధుల కట్టడి, విద్య, మానవ అక్రమ రవాణ, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, సమాజాభివృద్ధి, స్నేహ విస్తరణ, మానవాళిని గౌరవించడం అనే భావనలు అమిడి ఉంటాయి. 'కనుగొనడం' అనే అంశంలో భాగంగా క్రీడావ్యాప్తికి కంకణ బద్ధులు కావడం, లింగ వివక్షకు తావులేకుండా చూసుకోవడం, అన్ని వయస్సులు, వర్గాల వారిని ప్రోత్సహించడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటారు. అమెరికాలో 60-65 శాతం (దాదాపు 160 మిలియన్లు) ప్రజలు స్థూలకాయ సమస్యలతో బాధ పడుతున్నారు. సబ్-సహారా ఆఫ్రికన్ ప్రాంతంలో 237 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో నరకం అనుభవిస్తున్నారు. ఓలంపిక్ డే వేదికలో క్రీడలు మాత్రమే కాకుండా సామాజికాభివృద్ధి అంశాలు కూడా చర్చించడం జరుగుతుంది. 2వ ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లలో ఓలంపిక్ క్రీడలు నిర్వహించలేదు.

ఓలంపిక్ క్రీడల్లో భారతం:

1900 పారిస్ ఓలంపిక్స్ నుంచి ఇండియా ఓలంపిక్ క్రీడల్లో పాలుపంచుకుంటూ అథ్లెటిక్స్‌లో ఏకైక క్రీడాకారుడు నార్మన్ ప్రిచ్ఛర్డ్ ఏసియాలోనే తెలిసారి రెండు వెండి పథకాలు గెలవడం జరిగింది. ఇప్పటి వరకు భారత క్రీడాకారులు 9 బంగారు, 7 వెండి, 12 రజత పతకాలు గెలవడం జరిగింది. 1920 నుంచి సమ్మర్ ఓలంపిక్స్, 1964 నుంచి వింటర్ ఓలంపిక్ క్రీడల్లో భారత జట్లు పాల్గొంటున్నాయి. సర్ దొరాబ్జీ టాటా చొరవతో 1923-24లో ఏర్పడిన ఇండియన్ ఓలంపిక్ కమిటీ నేతృత్వంలో 140 కోట్లకు పైగా దేశ జనాభా కలిగి ఉన్నప్పటికీ గత శతాబ్దకాలంలో 35 ఓలంపిక్ పతకాలు మాత్రమే గెలవడం అత్యంత విచారకరం. అదే క్రమంలో 33.3 కోట్ల జనాభా మాత్రమే కలిగిన అమెరికా 2,633 ఓలంపిక్ పతకాలు గెలుపొందడం గమనించాలి. 2048లో భారతదేశం ఓలంపిక్, పారా ఓలంపిక్ క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ, తన గట్టి ప్రయత్నాలను ప్రారంభించింది.

ఇండియన్ ఓలంపిక్ అసోసియేషన్:

మన దేశంలో 34 రాష్ట్ర ఓలంపిక్ సంఘాలు, రైల్వే, సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డులు ఉన్నాయి. ప్రస్తుతం 38 జాతీయ క్రీడా ఫెడరేషన్లు సభ్యులుగా ఇండియన్ ఓలంపిక్ అసోసియేషన్ పని చేస్తున్నది. రాష్ట్ర ఓలంపిక్ అసోసియేషన్ పరిధిలో జిల్లా ఓలంపిక్ అసోసియేషన్లు చురుకైన బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన ఇండియాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వసతుల లేమి, మౌళిక వనరుల కొరత, ప్రోత్సాహం కొరవడడం, మితిమీరిన రాజకీయ జోక్యం లాంటి కారణాలతో ఓలంపిక్స్‌లో పూర్తి జట్లు పాల్గొంటున్నప్పటికీ పతకాల పంట పండకపోవడం అత్యంత బాధాకరం.

ప్రపంచంలోనే అతి పెద్ద యువశక్తి కలిగిన "యంగ్ ఇండియా"లో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుందాం. ఈ లక్ష్యంతో ఇండియన్ ఓలంపిక్ అసోసియోషన్ నిస్పక్షపాతంగా వ్యవహరిస్తూ, భారతదేశ కీర్తిని క్రీడా వేదికల మీద ఇనుమడింపజేయాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అమర వీరుల సంస్మరణ దినోత్సవం

- ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- కేఎంసీ మేయర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్

ఖమ్మం, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు చివరి రోజు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ లు ఘన నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు జరిగిన స్మారక సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి చేసిన త్యాగం ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయన్నారు. దశాబ్ది వేడుకల్లో నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించేందుకు హైదరాబాద్ నడి బొడ్డున హుస్సేన్ సాగరతీరంలో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవం చేస్తున్నారని అన్నారు.ఆత్మ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమనేత కేసీఆర్ సర్కారు అమరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తూ ఆసరానిస్తున్న దన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలను రాష్ట్రం ఏర్పాటైన రెండేండ్లలోనే అక్కున చేర్చుకుందని, అమరుల కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేయగా..కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన విషయం గుర్తు చేశారు. 2016 జూన్ 2న రాష్ట్రం రెండో అవతరణ రోజునే దీన్ని పూర్తి చేసిందని, అమరుల కుటుంబ సభ్యుల్లో కొందరికి చదువు, వయసు వంటి నిబంధనల్లో అనేక సడలింపులు ఇచ్చి ఉద్యోగాలను కల్పించిందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర సాధన కోసం సాగిన పోరులో అనువులు బాసిన అమరులకు ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వం స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తు..అమరుల ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపేలా సాగుతున్న పాలనపై అమరుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కూడిన ఉద్యమ ట్యాగ్‌లైన్‌ను పరిపూర్ణం చేస్తూ సాగుతుండడంపై నేడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారుని, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజు గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, వాడవాడలా అమరులకు ఘనంగా నివాళులర్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అంతటా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ప్రవేశపెట్టిన "అమరుల సంస్మరణ" తీర్మానాన్ని కార్పొరేటర్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు, ఉద్యమకారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

జగన్ సర్కార్ మరో కీలక నిర్ణయం..

- రేపట్నుంచీ ఉచితంగా11 రకాల సర్టిఫికెట్‌లు జారీ

అమరావతి జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జగన్ సర్కార్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (శుక్రవారం) జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించింది. మొత్తం 11 రకాల సర్టిఫికెట్‌లు జారీ కోసం నిర్వహించే ఈ క్యాంపుల్లో ఇప్పటి వరకూ తీసుకుంటున్న యూజర్ చార్జ్‌లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న సురక్ష కింద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికెట్‌లు కోరే వారికి కుల, నివాస, ఆదాయ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌లు.. ఇలా 11 సర్టిఫికెట్లకు ఎటువంటి చార్జీలు లేకుండా అందించాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది. అంటే దాదాపు 11 రకాలైన సర్టిఫికెట్లు ఉచితంగానే ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు జీఓఆర్‌టీ నెంబరు 10ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.

సీఎల్పీ నేత భట్టికి పొంగులేటి పరామర్శ

ఖమ్మం, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరామర్శించారు. సకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలంలో ఉన్న భట్టిని పొంగులేటి శ్రీని వాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్యలతో కలిసి పరామర్శించి ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనా రోగ్య బారి నుంచి త్వరగా కోలుకొని పాదయాత్రను తిరిగి కొనసాగించాలని ఈ సందర్భంగా పొంగులేటి ఆకాంక్షించారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

హైదరాబాద్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ గవర్నమెంట్ బాలికల హై స్కూల్ లో ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం ను పురస్కరించుకుని పాఠశాల లో ని ప్రైమరీ మరియు హై స్కూల్ విద్యార్థులు కు రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారి చేతుల మీదుగా 300 (మూడు వందల) నోట్ బుక్ లను మరియు స్టోరీ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. శ్రీదేవి గారు విచ్చేసి విద్యార్థులు కు యోగ మీద అవగాహన కల్పించి దీనిని జీవితం లో భాగం చేసుకోవాలని పిల్లలకు సూచించారు. అనంతరం స్కూల్ హెడ్ మాస్టర్ సుశ్రిత దత్తా ని మరియు శ్రీదేవి గారిని శాలువ తో సత్కరించారు. చైర్మన్ భీమ్ రెడ్డి గారు మాట్లాడుతూ మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని పలువురి విశ్వాసం. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. కాబట్టి అందరూ ప్రతి రోజూ యోగాను సాదన చేసి వ్యాధులు ను రాకుండా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్ అభేధా,సుధీర్ కుమార్, డా. శ్రీదేవి, ప్యాట్రన్ సభ్యులు అర్షద్ అలీ, జగన్నాధం ప్రవీణ్, నరసింహ రెడ్డి, మహేంద్ర రెడ్డి, వెంకట్, జూబెర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి పోడు రైతులకు పట్టాలు పంపిణీ

- 26 నుంచి రైతుబందు పంపిణీ

హైదరాబాద్, జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఈ నేపథ్యంలో ఈ నెల 24 నుంచి పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. 1.50 లక్షల మంది పోడు రైతులకు 4 లక్షల ఎకరాల పట్టాలకు సంబంధించిన పట్టాలను అందజేయనున్నారు. అలాగే రాష్ట్రంలో రైతుబంధు పథకం కింద కొత్త రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఈ నెల 16 నాటికి వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ పూర్తయి, పాస్‌బుక్ పొందినవారు ఈ సీజన్‌లో రైతుబంధుకు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాల్లో అర్హులైన రైతుల నుంచి ఏతవోలు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. కొత్త రైతులే కాకుండా భూమి ఉన్నప్పటికీ గతంలో ఎన్నడూ రైతుబంధు సాయం పొందని రైతులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి ఈ నెల 26 నుంచి రైతుబందు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ స్పష్టం చేయడంతో తదనుగుణంగా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. ఇప్పటికే రైతుబంధు అర్హులకు సంబంధించిన వివరాలను సీసీఎల్ఏ నుంచి స్వీకరించినట్టు తెలిసింది. ఇక ఈసారి కొత్త రైతులు సుమారు లక్ష మంది వరకు ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గత సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 65 లక్షల మందికి రైతుబంధు పంపిణీ చేసింది. ఈ సీజన్‌లో కొత్త రైతులతోపాటు పోడు రైతులకు కూడా రైతుబంధు పంపిణీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే. దీంతో ఈసారి రైతుబంధు లబ్ధిదారుల సంఖ్య 67.50 లక్షలకు చేరుతుందని అధికారులు భావిస్తున్నారు.

భూమి పాస్‌బుక్ జిరాక్స్ లేదా ఎమ్మార్వోతో డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, 2.రైతు ఆధార్‌కార్డు జిరాక్స్, 3.బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్

శారీరకంగా ఎంత చురుగ్గా ఉంటే మెదడు అంత చురుగ్గా ఉంతుంది

లండన్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జ్ఞాపక శక్తిని పెంచుకోవటానికి.. దాన్ని మరింత పదును తేల్చేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. మెదడును ఎంత ఎఫెక్టివ్ గా పని చేయిస్తే అంత ఫలితం ఉంటుందన్న విషయం తెలిసిందే అయినా.. ఇందుకోసం ఏం చేయాలి? అన్నది ప్రశ్న. అయితే.. తాజాగా జరిపిన అధ్యయనం సరికొత్త విషయాల్నివెల్లడించింది. జ్ఞాపకశక్తి పెంచుకునే గుట్టు లెక్కను తేల్చిన ఈ అధ్యయన ఫలితాలు ఆసక్తికరంగా మారాయి.యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్ పరిశోధకులు తాజాగా నిర్వహించిన అధ్యయనంలో సరికొత్త అంశాలు వెలుగు చూశాయి. ముప్పై.. నలభై.. యాభై ఏళ్ల వయసులో వ్యక్తి చేసే శారీరక శ్రమ వయసు మీద పడిన తర్వాత మెదడు పని తీరును మెరుగుపరుస్తుందన్న విషయాన్ని గుర్తించారు. శారీరకంగా ఎంత చురుగ్గా ఉంటే మెదడు అంత చురుగ్గా ఉంటుందని.. ఎంత శ్రమిస్తే.. మెదడుకు అంత లాభమని తాజా అధ్యయనం స్పష్టం చేసింది.30 ఏళ్ల పాటు ఆటలు ఆడిన వారు.. వ్యాయామం చేసిన వారు.. వాకింగ్.. స్కైక్లింగ్ సహా ఇతర శారీరక శ్రమలు చేసే వ్యక్తుల మెదడు పనితీరు 69 ఏళ్ల తర్వాత ఎలా ఉంటుందన్న అంశంపై 30 ఏళ్ల పాటు పరిశోధనలు చేశారు. దీనికి సంబంధించిన అంశాల్ని న్యూరాలజీ.. న్యూరోసర్జరీ అండ్ సైకియాట్రీ జర్నల్ లో పబ్లిష్ అయ్యాయి.

సుదీర్ఘ కాలం సాగిన ఈ పరిశోధన ఎలా సాగిందంటే.. 1946లో పుట్టిన వారిని పరిశోధన కోసం ఎంపిక సుకొన్నారు. వారిలో 53 శాతం మహిళలు.. మిగిలిన 47 శాతం పురుషుల కాంబినేషన్ లో ఉంచారు. 30 -69 ఏళ్లు వచ్చే వరకు వివిధ వయసుల్లో అధ్యయనంలో పాల్గొన్న వారి శారీరక శ్రమను పరిశీలించి.. 69 ఏళ్ల వయసులో వారి మెదడు పని తీరుపై అధ్యయనం చేశారు.వయసులో ఉన్నప్పుడు ఏదో ఒక శారీరక శ్రమ చేయటాన్ని ప్రామాణికంగా తీసుకున్నారు. అదే సమయంలో ప్రత్యేకంగా ఎలాంటి వ్యాయామం చేయని వ్యక్తుల మెదడు పని తీరును పరిశీలించారు. ఇలా చేసిన అధ్యయనానికి సంబంధించి పేర్కొన్న ముఖ్యాంశాల్ని చూస్తే.. - ఏదైనా పని చేసినప్పుడు ఒకదాన్ని మరొకటి సమన్వయం చేసుకుంటాయి. అంటే.. శ్రమించే కొద్దీ వాటి మధ్య కోఆర్డినేషన్ పెరుగుతూ పోతుంది. - కొద్దిపాటి శారీరక శ్రమ కూడా పెద్ద వయసులో జ్ఞాపకశక్తి తగ్గకుండా ఉండేందుకు.. మరింత మెరుగుపడేందుకు ఒక ఔషధంలా పని చేస్తుంది. ఎలాంటి శారీరక శ్రమ చేయని వారు.. నెలకు నాలుగుసార్లు ఏదో ఒక రకమైన శ్రమ చేసిన వారు.. అంతకు మించి ఎక్కువ రోజులు శ్రమించిన వారిని విడివిడిగా అధ్యయనం చేశారు.

తీరిక సమయాల్లో శారీరకంగా శ్రమించే 60 ఏళ్ల పైబడిన వారి మెదడు పని తీరు..ఎలాంటి శ్రమ చేయని వారితో పోలిస్తే.. శ్రమ చేసే వారి మెదడుపని తీరు మెరుగ్గా ఉంది. - నెలలో కనీసం నాలుగుసార్లు తేలికపాటి శ్రమ చేసినా మెదడు చురుకుగా పని చేస్తోంది,

ఖగోళ శాస్త్రవేత్త, రచయిత మరియు సైన్స్ కమ్యూనికేటర్ శ్రీ నీల్ డె గ్రాసే టాయ్ సన్ తో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 22:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అమెరికాకు చెందిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త, రచయిత మరియు సైన్స్ కమ్యూనికేటర్ శ్రీ నీల్ డె గ్రాసే టాయ్ సన్ తో యుఎస్ఎ లోని న్యూ యార్క్ లో ఈ రోజు న సమావేశమయ్యారు.

యువతీ యువకుల లో విజ్ఞాన శాస్త్ర సంబంధి ఆలోచనల ను వృద్ధి చెందింపచేసే అంశం పై ప్రధాన మంత్రి మరియు శ్రీ టాయ్ సన్ లు వారి అభిప్రాయాల ను ఒకరు మరొకరి కి వెల్లడించుకొన్నారు. వారు ఉభయులు అంతరిక్ష రంగం లో భారతదేశం సాధిస్తున్న తీవ్ర ప్రగతి ని, మరి అదే విధం గా భారతదేశం అమలు పరుస్తున్న విభిన్నమైన అంతరిక్ష అన్వేషణ మిశన్ లను గురించి చర్చించారు.

భారతదేశం సరికొత్త గా తీసుకు వచ్చిన జాతీయ అంతరిక్ష విధానం లో భాగం గా ప్రైవేటు రంగ అవకాశాల ను గురించి మరియు విద్య పరమైనటువంటి సహకారాన్ని గురించి కూడా ప్రధాన మంత్రి మరియు శ్రీ టాయ్ సన్ లు చర్చించారు.

మహిళలతో కిటకిటలాడిపోతున్న కర్ణాటక ఆర్టీసి బస్లు

బెంగళూరు జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కర్ణాటక లో ఆర్టీసీ బస్సులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే ఏ బస్సును చూసినా హౌస్ ఫుల్లుగా కనబడుతోంది. కొన్నిరూట్లలో అయితే జనాలు బస్సులను అడ్వాన్ బుకింగ్ కూడా చేసుకుంటున్నారట. అవసరం ఏదైనా కానీండి ఆడోళ్ళు ఆర్టీసీ బస్సుల ను మాత్రమే ఎక్కువతున్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని కోరుతు పార్టీ కొన్ని హామీలనిచ్చింది. అందులో మహిళల కు గ్రామీణ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా ఒకటి. చెప్పినట్లుగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మహిళల కు ఉచితబస్సు ప్రయాణ సౌకర్యం కల్పిం చారు. మొదటిరెండు రోజులు పెద్దగా ఆదరణ కనిపించలేదు.అయితే మూడు నాలుగో రోజునుండి ఏ బస్సుచూసినా ఆడోళ్ళ తోనే నిండిపోయి కనబడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాల కు కూడా మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారట. ఒక లెక్కప్రకారం గడచిన 8 రోజుల్లో సుమారు 4 కోట్లమంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారు.బస్సుల్లో ప్రయాణించిన సంఖ్య కర్నాటక లో ఆల్ టైం రికార్డు. అయితే ఇన్ని కోట్ల మంది బస్సుల్లో ఎక్కితే ఆమేర కు ఆర్టీసీకి మంచి ఆదాయం రావాలి. కానీ ఉచితం కాబట్టి డైరెక్టుగా ఆదా యం ఏమీ రాలేదు. కాకపోతే ఈ మొత్తాన్ని ఆర్టీసీకి ప్రభుత్వం నుండి రీఎంబర్స్ అవ్వాలి.ప్రభుత్వం సక్రమ ంగా ఇవ్వాల్సిన డబ్బులు చెల్లిస్తేనే ఆర్టీసీకి ఆదాయంవచ్చి ఏదోనాటికి లాభాలబాట పడుతుంది. మామూ లుగా ఏ రాష్ట్రంలో అయినా ఓట్లకోసం పార్టీలు వరాలిచ్చేస్తాయి. తర్వాత వాటిని సక్రమంగా పట్టించు కోవు .లెక్కల ప్రకారం 8 రోజుల ఆదాయం సుమారు 85 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీఎంబర్స్ చేయాలి. మరి చేస్తుందో లేదో చూడాల్సిందే. చేయక పోతే మాత్రం ఉచిత ప్రయాణం హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ని తన చేతులతో తానే ఉరేసినట్లుగా జనాలు అనుకోవాలి. ఎందుకంటే ఒకవైపు ఉచితమని హామీ ఇచ్చేసి మరోవైపు ఆర్టీసీని ఆర్థికంగా దెబ్బకొడితే చివరకు సంస్థ మూతపడటం ఖాయం. వేలాదిమంది పని చేసే సంస్థ మూతపడిందంటే సంస్థకు ఉరికాక మరేమిటి ?

బ్రిడ్జ్ వాటర్ అసోసియేట్స్ సహ వ్యవస్థాపకుడు రే డేలియోతో సమావేశమైన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 22:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అమెరికాకు చెందిన ఇన్వెస్టరు, రచయిత మరియు హెజ్ ఫండ్ "బ్రిజ్ వాటర్ అసోసియేట్స్" యొక్క సహ వ్యవస్థాపకుడైన శ్రీ రే డేలియో తో యుఎస్ఎ లోని న్యూ యార్క్ లో ఈ రోజు న సమావేశమయ్యారు.

ఆర్థిక వృద్ధి కి ప్రోత్సాహాన్ని అందించడం కోసం ప్రభుత్వం అమలుపరుస్తున్న సంస్కరణల ను గురించి ప్రధాన మంత్రి శ్రీ డేలియో తో జరిపిన సంభాషణ లో ప్రముఖం గా పేర్కొన్నారు. ఆ సంస్కరణల లో, నియమాల పాలన భారాన్ని తగ్గించడం మరియు పెద్ద సంఖ్య లో ఉన్న చట్టపరమైన నిబంధన ల ను నేరాల కోప నుండి తప్పించడం వంటివి భాగం గా ఉన్నాయి. శ్రీ డేలియో భారతదేశం లో మరిన్ని పెట్టుబడుల ను పెట్టాలంటూ ప్రధాన మంత్రి ఆహ్వానం పలికారు.

ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
హైదరాబాద్
ప్రముఖ కవి డా॥ ఎన్. గోపి
జన్మదినం సందర్భంగా
డా॥ ఎన్. గోపి రచించిన కవితా సంపుటి
'క్రియ ఒక జీవన లయ'
ఆవిష్కరణ - అంకితోత్సవం
తేది: ఆదివారం 25 జూన్, 2023, సాయంత్రం 6 గంటలకు
రవీంద్రభారతి సమావేశమందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్
ముఖ్యఅతిథి - ఆవిష్కర్త : శ్రీ కె. రామచంద్రమూర్తి, సీనియర్ పాత్రికేయులు
సభాధ్యక్షులు : డా॥ పోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త
కృతి స్వీకర్త : శ్రీ కిల్లాడ సత్యనారాయణ, ఐ.పి.ఎస్. ప్రముఖ కవి, రచయిత, ఎ.డి.జి. ఉత్తర్‌ప్రదేశ్
విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ, సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్రం
గౌరవ అతిథి : శ్రీ వంగల హర్షవర్ధన్, ప్రముఖ రచయిత, పూర్వ జాయింట్ కమీషనర్ (సి.టి.)
గ్రంథసమాలోచన : డా॥ ఎస్. రఘు, ప్రముఖ విమర్శకుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా తెలుగు శాఖ
ఆత్మీయ అతిథి : శ్రీ కుడికాల వంశీధర్, ప్రముఖ కవి, సాఫ్ట్‌వేర్ ఇంజినీ

గడిచిన తొమ్మిదేళ్లలో మనం దేశంలో మొత్తం పర్యాటక పర్యావరణాన్ని అభివృద్ధి చేయటానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చాం

న్యూఢిల్లీ, జూన్ 22:ఈ రోజు గోవాలో జరిగిన జి 20 పర్యాటక మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ వీడియో సందేశంలో ప్రసంగించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, 'అపురూపమైన భారతదేశం' భావన స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ, పర్యాటక శాఖల మంత్రులు ప్రపంచవ్యాప్తంగా రెండు ట్రిలియన్లకు పైబడ్డ రంగాన్ని నిర్వహిస్తున్నప్పటికీ పర్యాటక శాఖామంత్రులు తామే పర్యాటకులుగా మారే పరిస్థితి చాలా అరుదైన అవకాశంగా అభివర్ణించారు. భారతదేశంలోని పేరుమోసిన పర్యాటక కేంద్రాల్లో ఒకటైన గోవాలో పర్యాటక మంత్రుల సమావేశం జరుగుతుండటాన్ని ప్రస్తావిస్తూ, అతిథులు తమ చర్చల బిజీ షెడ్యూల్ లో కొంత సమయాన్ని గోవా సహజ అందాలను, ఆధ్యాత్మిక శోభను తిలకించటానికి కేటాయించాలన్నారు.

పర్యాటక రంగం పట్ల భారతదేశ వైఖరి ప్రాచీన సంస్కృత గ్రంథాలలో చెప్పినట్టు 'అతిథి దేవోభవ' అనే భావన మీద ఆధారపడిందని, అతిథే దేవుడనేది దానర్థమని ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. పర్యాటకం అనేది కేవలం కొత్త ప్రదేశాలు చూడటం కాదని, పరిసరాలలో లీనమై పోవటమని గుర్తు చేశారు. అది సంగీతమైనా, ఆహారమైనా, కళలైనా, సంస్కృతి అయినా భారతదేశపు వైవిధ్యం ఒక అద్భుతమన్నారు. ఉన్నతమైన హిమాలయ పర్వతాలైనా, దట్టమైన అడవులైనా, పొడిబారిన ఎడారులైనా, అందమైన బీచ్ లు, సాహస క్రీడలైనా, ధ్యానకేంద్రాలైనా భారతదేశంలో అందరికీ అన్నీ ఉన్నాయన్నారు. భారతదేశం తన జి 20 అధ్యక్షతన దేశ వ్యాప్తంగా దాదాపు 100 నగరాలలో 200 సమావేశాలు ఏర్పాటు చేసిందని, దేని వలన ప్రతి అనుభవమూ మరొక దానికి భిన్నంగా ఉంటుందని చెప్పారు. "ఈ సమావేశాలకు ఇప్పటికే హాజరైన మీ మిత్రులను అడిగితే, ఏ ఇద్దరి అనుభవమూ ఒక రకంగా ఉండదని నేను కచ్చితంగా చెప్పగలను" అన్నారు.

పర్యాటక రంగంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సుసంపన్నమైన దేశ వారసత్వ సంపదను కాపాడటం భారత పర్యాటక రంగానికి కీలకమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన మతాలవారినీ భారత పర్యాటకరంగం ఆకట్టుకుంటుందన్న విషయాన్ని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయటం మీద కూడా దృష్టి సారించిన సంగతి చెబుతూ, వారణాశి తదితర ఆధ్యాత్మిక నగరాలలో మౌలిక సదుపాయాలు పెంచటం ద్వారా పది రెట్లమంది యాత్రికులు పెరిగి ఇప్పుడు 7 కోట్లకు చేరారన్నారు. భారతదేశం ఇప్పుడు సరికొత్త పర్యాటక ప్రదేశాలను సృష్టిస్తున్నదని చెబుతూ, ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహాన్ని ఉదహరించారు. అది ప్రారంభమైన ఏడాదిలోపే 27 లక్షలమంది యాత్రికులను ఆకట్టుకున్న విషయం గుర్తు చేశారు. గడిచిన తొమ్మిదేళ్లలో దేశంలోని మొత్తం పర్యాటక పర్యావరణాన్ని అభివృద్ధి చేయటం మీద దృష్టిపెట్టామన్నారు. రవాణా మౌలిక సదుపాయాలు, ఆతిథ్యం, నైపుణ్యాభివృద్ధి, చివరికి వీసా వ్యవస్థ దాకా సంస్కరణల్లో పర్యాటకరంగాన్ని కీలకంగా మార్చామన్నారు. ఉపాధి కల్పనలోనూ, సామాజిక సమ్మిళితి లోనూ, ఆర్థికాభివృద్ధిలోనూ ఆతిథ్య రంగానికి అవకాశం ఎక్కువగా ఉందని చెప్పారు. పైగా, ఈ రంగంలో మిగిలిన రంగాలకంటే ఎక్కువగా మహిళలకు, యువతకు అవకాశాలు లభిస్తాయన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలసాధన వేగవంతం చేయటంలో పర్యాటక రంగ ప్రాధాన్యాన్ని భారతదేశం కూడా గుర్తించటం పట్ల ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

పరస్పరం సంబంధమున్న ఐదు ప్రాధాన్యతాంశాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అవి – హరిత పర్యాటకం, డిజిటైజేషన్, నైపుణ్యాభివృద్ధి, పర్యాటక రంగ ఎంఎస్ఎంఈలు, డెస్టినేషన్ మేనేజ్ మెంట్. ఇవి భారతదేశ ప్రాధాన్యాలే కాక అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యాలకు అద్దం పడుతున్నాయని కూడా స్పష్టం చేశారు. కృత్రిమ మేధ. అగ్మెంటెడ్ రియాలిటీ లాంటి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నవకల్పనలకు బాటలు వేయాలని సూచించారు. భారతదేశం ఈ దిశగా కృషిచేస్తూ, దేశంలో మాట్లాడే వివిధ భాషలకు తక్షణ అనువాదం అందించే కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వాలు, వ్యాపార దక్షులు, మదుపుదారులు, మేధావుల మధ్య సహకారం, సమన్వయం ఉంటే పర్యాటకరంగంలో సాంకేతికత వినియోగ వేగాన్ని పెంచవచ్చు నన్నారు. . పర్యాటక రంగ కంపెనీల వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తూ నిబంధనల సడలింపు ద్వారా వాటికి సులభంగా పెట్టుబడులు లభించటానికి, నైపుణ్యాభివృద్ధి ద్వారా నిపుణులు అందుబాటులో ఉంచటానికి కృషి జరగాలని సూచించారు.

''తీవ్రవాదం విభజిస్తుంది, పర్యాటకం ఏకం చేస్తుంది" అని ప్రధాని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల ప్రజలనూ ఏకం చేసి సామరస్య సమాజాన్ని సృష్టించే శక్తి పర్యాటక రంగానికి ఉందని అన్నారు. పర్యాటక మంత్రుల సమావేశంలో జరిగే చర్చలు, గోవా రోడ్ మ్యాప్ పర్యాటకరంగంలో మార్పుకు ఉన్న శక్తిని సాకారం చేయగలవని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశపు జి 20 అధ్యక్షత లక్ష్యమైన వసుధైవ కుటుంబకం – 'ఒక కుటుంబం, ఒక భూమి, ఒక భవిష్యత్తు' ప్రపంచ పర్యాటకానికి సైతం వర్తిస్తుందన్నారు.

భారతదేశం పండుగలకు నిలయమని చెబుతూ గోవాలో త్వరలో జరగబోయే సావో, జోవో వేడుకలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. వచ్చే సంవత్సరం జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రస్తావిస్తూ, భారతదేశంలో ప్రజాస్వామ్య వేడుకలను కూడా చూడాల్సిందిగా విదేశ ప్రముఖులకు సూచించారు. ప్రజాస్వామ్య మాతృదేశంలో ఈ వేడుకలలో వందకోట్ల మంది వోటర్లు దాదాపు నెలరోజులకు పైగా పాల్గొని ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం ప్రకటించటం దీనికి ప్రాధాన్యం తెచ్చిపెడుతుందన్నారు. పది లక్షలకు పైగా వోటింగ్ కేంద్రాలతో వైవిధ్యభరితంగా ఉండే ఈ ప్రక్రియ చూడటానికి ప్రదేశాలకు కొరతే ఉండదన్నారు. ప్రజాస్వామ్య వేడుకలు చూడటానికి రావలసిందిగా అతిథులను ఆహ్వానిస్తూ ప్రధాని తన ప్రసంగం ముగించారు.

తమ్ముడిని సొంత గూటికి చేర్చేందుకు కోమటిరెడ్డి మంతనాలు

హైదరాబాద్ /నల్లగొండ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎవరూ లేక ఒంటరిగా ఫీలవుతున్నారా..? ఇప్పుడు ఆయనకు ఎవరూ అండగా లేరా..? పార్టీలో ఉన్న సొంత తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాషాయ కండువా కప్పుకోగా.. శిష్యుడిగా ఉన్న చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో ఇప్పుడు ఆయనకు నా అని చెప్పుకునే వాళ్లెవరూ లేకుండా పోయారా..? ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆ ఇద్దర్నీ ఘర్ వాపసీ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారా..? అంటే తాజా పరిణామాలను బట్టి చూస్తే ఇవే అక్షరాలా నిజమని పిస్తోంది. ఇంతకీ వెంకటరెడ్డి ఏం చేయబోతున్నారు..? కాంగ్రెస్‌ను కాదని వెళ్లిన వారంతా ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉన్నారు..? అనేది పరిశీలిస్తే కోమటిరెడ్డి బ్రదర్స్.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో మంచి గుర్తింపు ఉంది.. కాంగ్రెస్‌తోనే పొలిటికల్ కెరియర్ ప్రారంభమైంది. వైఎస్ హయాంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓ వెలుగు వెలిగారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత బ్రదర్స్ ఇద్దరికీ పరిస్థితులు అనుకూలించలేదు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ బ్రదర్స్ ఇద్దరూ సిట్టింగ్‌లుగానే ఉంటూ వస్తున్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి.. కాషాయ పార్టీలో చేరడం.. రాజీనామా చేయడంతో మునుగోడు ఉప ఎన్నిక రావడం ఆ తర్వాత జరిగిన పరిణామాలన్నీ తెలిసిందే. అయితే సొంత తమ్ముడే పార్టీని వీడి వెళ్లడంతో.. వెంకటరెడ్డి కూడా అదేబాటలో నడుస్తారని వార్తలు వచ్చాయి కానీ.. అవేమీ జరగలేదు. మరోవైపు.. కోమటిరెడ్డి శిష్యుడిగా ఉన్న చిరుమర్తి లింగయ్యను రాజకీయాల్లోకి తెచ్చి నకిరేకల్ నుంచి నిలిపి ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. ఆయన కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో రైట్ హ్యాండ్‌గా ఉన్న తమ్ముడు.. ఇటు శిష్యుడు ఇద్దరూ పార్టీ నుంచి వెళ్లిపోవడంతో వెంకటరెడ్డి బలం తగ్గిపోయిందని ఫీలవుతున్నారట. అందుకే ఇక ఆ ఇద్దర్నీ తిరిగి కాంగ్రెస్‌లో చేర్చేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని టాక్ నడుస్తోంది. ఆ ఇద్దరూ మళ్లీ తనవెంట ఉంటే.. వెయ్యి ఏనుగుల బలమున్నట్లు అని కోమటిరెడ్డి తన అత్యంత సన్నిహితులతో చెప్పుకున్నారట. అందుకే ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో తిరిగి సొంత గూటికి చేర్చేందుకు మంతనాలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

వడ్డీలతో కూడిన అప్పులకు వీలైనంత దూరంగా ఉండాలి

హైదరాబాద్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);సకాలంలో అప్పులు చెల్లించడం అత్యంత తెలివైన పని. అలా నడుచుకుంటే చెల్లించాల్సినవేమీ రుణభారం ఏమీ ఉండదు. అప్పు లేకుండా సేవింగ్స్, ప్లానింగ్స్‌పై దృష్టి పెట్టవచ్చు. ఇక పెట్టుబడి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పెట్టుబడి పెట్టడమంటే పెద్ద మొత్తంలో డబ్బు ఉండాల్సిన అవసరమేమీ లేదు. చిన్న మొత్తంలో కూడా పెట్టుబడి పెట్టొచ్చు. అంటే ఆదాయంలో కొద్ది మొత్తాన్ని దాచిపెట్టుకోవచ్చు. ఇలా చేస్తే ఇబ్బందుల్లో ఉన్న ఈ డబ్బును ఉపయోగించుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.ఖర్చులకు సంబంధించి చక్కటి బడ్జెట్‌ని రూపొందించుకోవాలి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా ఈ బడ్జెట్‌ని రూపొందించుకోవాలి. అప్పులపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాలి. ముఖ్యంగా వడ్డీలతో కూడిన అప్పులకు వీలైనంత దూరంగా ఉండాలి. అధిక వడ్డీ ఉండే లోన్ల విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. సకాలంలో చెల్లింపులు చేస్తూ ఉండాలి. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపు విషయంలో కూడా ప్రణాళికబద్ధంగా ఉండాలి.మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఖర్చులకు సంబంధించిన లెక్కలను ఎప్పటికప్పుడు రికార్డ్ చేసుకుంటూ ఉండాలి. తద్వారా అనవసర ఖర్చులు ఏంటనేవి కూడా తెలిసిపోతాయి. మరోవైపు అవసరమైన వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఖర్చు పెట్టాలి. ఉపయోగపడని వస్తువులపై కూడా ఖర్చు పెట్టకూడదు. రిటైర్మెంట్ ప్రణాళికలను సిద్ధం చేసుకోవడం చాలా ఉపయోగకరం. ఇక మనీ సేవ్ చేయడమంటే డబ్బు సంపాదిస్తున్నట్టేననే విషయాన్ని మరచిపోకూడదు. ఆదాయాన్ని మంచి ఖర్చులు చేయకూడదు. లభ్యమవుతున్నాయి కదా అని అప్పులు కూడా చేయకూడదు. ఆదాయ వ్యయాల నిష్పత్తిని లెక్కించుకొని జాగ్రత్తగా వ్యవహరించాలి. ఈ అలవాట్లను నేర్చుకునేవారు డబ్బు సంపాదనలో ముందుంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించిన పోలీసులు

హన్మకొండ,జూన్ 22:: అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవన ప్రాంగాణములో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల చిత్ర పటం ముందు వరంగల్ సీపీ ఏ. వి. రంగనాథ్ పుష్పలు ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించి తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అమరవీరులకు నివాళులు అర్పించిన వారిలో డీసీపీ లు మురళీధర్, కరుణాకర్, అబ్దుల్ బారి, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య, సురేంద్ర, తిరుమల్, శ్రీనివాస్, ఆర్. ఐ లు నగేష్, భాస్కర్, చంద్రశేఖర్ తో పాటు ఈ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీస్ అధికారులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొందిన దివ్యాంగుల సామూహిక యోగ

న్యూఢిల్లీ, జూన్ 22:అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 సందర్భంగా నిర్వహించిన సామూహిక యోగ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 20,000 మంది దివ్యాంగులు పాల్గొని యోగాసనాలు వేశారు. హైదరాబాద్ లోని కన్హా వెల్ నెస్ సెంటర్ లో జరిగిన యోగా ప్రదర్శనలో 3000 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. యోగా సామూహిక ఉద్యమంలా సాగాలని కోరుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుకు స్పందించి దృష్టి లోపం, వినికిడి లోపం, లోకోమోటర్స్ వైకల్యం, మేధో, అభివృద్ధి వైకల్యాలు, ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, తలసేమియా మొదలైన వైకల్యాలున్నవ్యక్తులు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబిలిటీస్ (ఎన్ఐఈపీఐడీ) సహకారంతో వికలాంగుల సాధికారత విభాగం (డిఇపిడబ్ల్యుడి) రంగారెడ్డి జిల్లా కన్హాగ్రామంలో "కన్హా వెల్ నెస్ సెంటర్"లో నిర్వహించిన కార్యక్రమంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించింది. దేశవ్యాప్తంగా వికలాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో సామూహిక యోగా ప్రదర్శనలు జరిగాయి.

"కన్హా వెల్ నెస్ సెంటర్"లో జరిగిన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన మంత్రి ఈ రోజు దేశవ్యాప్తంగా ఏకకాలంలో యోగాను పాటిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించి యోగా కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు అన్ని జాతీయ సంస్థలు, మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న కాంపోజిట్ ప్రాంతీయ కేంద్రాలు వెబినార్లు నిర్వహిస్తున్నాయని మంత్రి తెలిపారు.

ఢిల్లీ, కేరళ, గుజరాత్,పశ్చిమ బెంగాల్ లాంటి 16 రాష్ట్రాలకు చెందిన 3000 దివ్యాంగులు "కన్హా వెల్ నెస్ సెంటర్"లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులను మంత్రి అభినందించారు.

యోగాను ఇప్పుడు యావత్ ప్రపంచం ఆదరిస్తుంది. ఇది నిజంగా భారతదేశానికే గర్వకారణం. యోగా అనేది స్వీయ-వైద్య అభ్యాసం. ఉత్సాహంగా పని చేయడానికి, ఎక్కువ సేపు చురుకుగా ఉండటానికి శక్తిని పెంపొందించడానికి సహాయ పడుతుంది. ఇది దివ్యాంగులకు ఎంతో ప్రయోజనకరం' అని మంత్రి పేర్కొన్నారు

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.నారాయణ్ స్వామి యోగా సమాజంలో సామరస్యాన్ని, సమ్మిళితత్వాన్ని తీసుకువస్తుందని అన్నారు. ప్రజలందరూ సున్నితంగా ఆలోచించే విధానాన్ని అలవరచుకుని, దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించాలని కోరారు. "మన వారసత్వం పట్ల మనమందరం గర్విద్దాం. వసుధైక కుటుంబం లో భాగం కాడానికి కొత్త దార్శనికత చూద్దాం" అని ఆయన అన్నారు

మంత్రులు ప్రతి దివ్యాంగుడిని కలుసుకుని వారి మధ్య కూర్చుని మొత్తం 45 నిమిషాల పాటు యోగా చేశారు. ఈ కార్యక్రమంలో 200 మంది లబ్ధిదారులకు ఎడిఐపి పథకం కింద టిఎల్ఎం కిట్లు, పరికరాలు ఉచితంగా అందజేశారు.

ఎక్కువ మంది ఒక చోట చేరి యోగా చేసిన కార్యక్రమంగా అంతర్జాతీయ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో దివ్యాంగులు చేసిన యోగా నమోదయ్యింది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆన్ లైన్ లైవ్ సందేశం విని దివ్యాంగులు మరింత ఉత్సాహంగా యోగా చేశారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు జారీ చేశారు.

నైపుణ్యం ఉన్న కార్మికులకు అమెరికాలోనే తమ వీసాను రెన్యూవల్

-భారతీయులకు బైడెన్ సర్కార్ శుభవార్త

న్యూయార్క్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అమెరికాలో హెచ్-1బీ వీసా(ఊ-1ః ఎతిబజీబ) మీద పనిచేస్తున్న భారతీయులకు బైడెన్ సర్కార్ ఓ శుభవార్త చెప్పింది. నైపుణ్యం ఉన్న కార్మికులకు అమెరికాలోనే తమ వీసాను రెన్యూవల్ చేసుకునే అవకాశం కల్పించనున్నది. అమెరికా ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం అనేక మంది భారతీయులకు లాభం చేకూర్చనున్నది. వీసా రెన్యువల్ కోసం విదేశాలకు వెళ్లకుండా.. అమెరికాలోనే వీసాలను రెన్యువల్ చేసే అంశంపై అమెరికా సర్కార్ త్వరలో అధికారిక నిర్ణయాన్ని ప్రకటించనున్నది. భారతీయులతో పాటు ఇతర దేశాలకు చెందిన స్కిల్డ్ వర్కర్లకు ఈ వెసలుబాటు ఉపయోగపడనున్నది. పైలెట్ ప్రోగ్రామ్‌గా ఈ ప్రక్రియను స్టార్ట్ చేస్తున్నారు. మునుముందు దీన్ని విస్తరించే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికాలో హెచ్-1బీ వీసా ఉన్న భారతీయులే ఎక్కువ. గత ఏడాది అమెరికాకు వచ్చిన వారిలో 73 శాతం ఆ వీసా ఉన్నవారే ఉన్నారు. అయితే పైలెట్ ప్రోగ్రామ్ కోసం ఎటువంటి తరహా వీసాలకు అవకాశం ఇస్తారని అడిగిన ప్రశ్నకు మాత్రం అమెరికా హోంశాఖ సరైన రీతిలో స్పందించలేదు.ప్రతి ఏడాది అమెరికా సుమారు 65 వేల హెచ్-1బీ వీసాలను ఇస్తుంది. ఆయా కంపెనీలు స్కిల్డ్ ఉద్యోగులను నియమించుకుంటుంది. దీనితో పాటు అడ్వాన్స్‌డ్ డిగ్రీ ఉన్నవారికి అదనంగా 20వేల వీసాలను జారీ చేస్తుంది. ఆ వీసాలకు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. ఆ తర్వాత వాటిని రెన్యువల్ చేసుకునే అవకాశం కల్పిస్తారు. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం.. ఇన్‌ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ, అమెజాన్, ఆల్ఫాబెట్, మెటా సంస్థలు ఎక్కువ శాతం హెచ్-1బీ వీసాలు వాడుకుంటున్నాయి.

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

మెదక్, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి కార్యక్రమం అమరులను తలచుకునే మొదలు పెడతారని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ అన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కలెక్టరేట్ లోని ఆడిటోరియం లో తెలంగాణ అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, సంస్మరణ తీర్మానం చేయుటకు జిల్లా ప్రజా పరిషద్ అధ్యక్షురాలు హేమలతా శేఖర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ప్రజా పరిషద్ సమావేశంలో వెల్దుర్తి జెడ్పిటిసి రమేష్ గౌడ్ అమరుల సంస్మరణ తీర్మానం ప్రవేశపెట్టగా నర్సాపూర్ జెడ్పిటిసి బబ్యా నాయక్ బలపరచగా సభ ఆమోదించింది. ఈ సందర్భంగా అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ సభ రెండు నిముషాలు మౌనం పాటిం చింది. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమ ంలో 12 మంది అమరుల కుటుంబా లను శాలువాతో సన్మానించారు. అంతకుముందు చిన్న శంకరంపేట్ లో అమరుల స్తూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల లో నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, జిల్లా పరిషద్ సీఈఓ వెంకట శైలేష్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో-సచ్చుడో నినాదంతో అహింసా మార్గంలో రాష్ట్రముఖ్యమంత్రి 2009 లో చావు చివరిదాకా వెళ్ళివచ్చారని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణా ఇస్తదో, ఇవ్వదో అని విద్యార్థులు భావోద్వేగానికి గురై మేము పోతే ఒత్తిడి పెరిగి కేంద్రం తలొగ్గి రాష్ట్రం ఇస్తదని , తమ పిల్లలు, భవిష్యత్తు తరాలు బాగు పడతాయని ప్రాణత్యాగం చేశారని, శ్రీకాంతా చారి వంటి ఎందరో విద్యార్థులు అసులుబాసారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ తొలిదశ, మలిదశ లో అన్ని వర్గాల వారు ధర్నాలు,రాస్తారోకోలు, వివిధ రీతుల్లో నిరసనలు చేశారని గుర్తు చేశారు. ఏ ఆశయ సాధన కోసం బలిదానాలు చేశారరో ఆ దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తూ దేశంలోని 29 రాష్ట్రాలలో అన్ని రంగాలందు అగ్రగామిగా నిలుస్తూ ఆదర్శంగా నిలిచిందన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు సచివాలయానికి సమీపంలో స్మృతి జ్యోతి వెలిగిస్తున్నాని, వారి త్యాగాలు , ఆత్మా జ్యోతి రూపంలో చిరస్థాయిగా ఉంటుందని అన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులు మదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం అసులుబాసిన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు ..కుటుంబాలను త్యాగం చేస్తూ ఉద్యమంలో చురుకుగా పాల్గొని అసువులు తెలంగాణ సాధన కోసం అసువుబాసిన అమరుల మనోసంకల్పం గొప్పదని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాగిన తెలంగాణ పోరాటంలో ఆశించిన లక్ష్యాలు నెరవేర్చడంతో పాటు విభిన్న రంగాలలో పురోగతిని సాధించామని, తప్పక అమరుల ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటి సిలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశాజనకంగా కొత్త ప్రభుత్వానికి పన్నుల వసూళ్లు

-రెండు నెలల్లోనే రూ.25వేల కోట్లు పన్నుల రూపంలో వసూళ్లు ఊరట

-ఐదు గ్యారెంటీలతో పెనుభారం మోసే పరిస్థితి

జూలై 7న ప్రవేశపెట్టనున్నా కొత్త బడ్జెట్

బెంగళూరు జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఐదు గ్యారెంటీలతో పెనుభారం మోసే పరిస్థితి ఏర్పడింది. ఎలా నిధులు సమకూర్చుకోవాలో అనే ఆలోచనలో పడిన కొత్త ప్రభుత్వానికి పన్నుల వసూళ్లు కొంత ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల్లోనే రూ.25వేల కోట్లు పన్నుల రూపంలో రావడం ప్రభుత్వానికి ఊరటనిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి సొంత పన్నుల మూలమైన వాణిజ్య, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, వాహనాల పన్నుల ద్వారా ఉత్తమంగా ఆదాయం సమకూరుతోంది. జూలై 7న కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కొత్తగా పన్నులకు లక్ష్యం పెట్టుకోనున్నారు. కొత్త యాక్షన్‌ప్లాన్ అప్పటి నుంచి అమలులోకి రానుంది. కొవిడ్ తర్వాత రాష్ట్రంలో క్రమేపీ ఆర్థిక వ్యవహారాలు మెరుగవుతున్నాయి. అందుకు తగినట్లుగానే పన్నుల వసూళ్ల లక్ష్యం పూర్తి చేసేందుకు ఆర్థికశాఖ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. శాసనసభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడే 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. వాణిజ్య పన్నుల ద్వారా రూ.9,311 కోట్లు వసూలయింది. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి భాగం మార్చిలో సరుకు, సేవా వ్యవహారాలు మెరుగయ్యాయి. దీనికితోడు వ్యాపార వ్యవహారాలు, పారిశ్రామికవేత్తలతో పాటు ఉత్తమ లావాదేవీలు కొనసాగిన మేరకు పన్నుల చెల్లింపుల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగింది. అబ్కారీ శాఖ ద్వారా రెండు నెలల్లో రూ.4,484 కోట్లు ఆదాయం సమకూరింది. మే నెలలో రూ.2,526 కోట్లు వసూలైంది. గత సంవత్సరంతో పోలిస్తే రూ.187 కోట్లు అధికంగా వసూలైంది. శాసనసభ ఎన్నికలు, ఫలితాలు ప్రకటించిన వ్యవధిలోనే ఆదాయం పెరగడం విశేషం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా

కొనసాగుతున్న వడగాలులు, వేడి సంబంధిత అనారోగ్యాలపై 7 ప్రభావిత రాష్ట్రాలతో ప్రజారోగ్య సంసిద్ధతను సమీక్షించిన డాక్టర్ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, జూన్ 22:''సమర్థవంతమైన విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ అనేది సమిష్టి కృషి. కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయ చర్యలతో వడగాల్పుల కారణంగా ఎలాంటి మరణాలు సంభవించకుండా చూసుకోవచ్చు.'' అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అన్నారు.

కొనసాగుతున్న వడగాలులు, వేడి సంబంధిత అనారోగ్యాలపై ప్రజారోగ్య సంసిద్ధతను ఏడు ప్రభావిత రాష్ట్రాల (బీహార్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ ఘడ్ , తెలంగాణ) మంత్రులు ముఖ్య కార్యదర్శులు / అదనపు ప్రధాన కార్యదర్శులు , సమాచార కమిషనర్లతో

డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ఈ రోజు వర్చువల్ గా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పీ బఘేల్, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్ వర్చువల్ గా పాల్గొన్నారు.

ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులలో బీహార్ విపత్తు నిర్వహణ మంత్రి శ్రీ షానవాజ్, జార్ఖండ్ ఆరోగ్య, విపత్తు నిర్వహణ మంత్రి శ్రీబన్నాగుప్తా, ఒరిస్సా విపత్తు నిర్వహణ మంత్రి శ్రీమతి ప్రతిమ , తెలంగాణ ఆరోగ్య మంత్రి శ్రీ హరీష్ రావు , ఉత్తర ప్రదేశ్ విపత్తు నిర్వహణ మంత్రి శ్రీ అనూప్ వాల్మికి, ఉత్తర ప్రదేశ్ ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ మాయానేశ్వర్ సింగ్ ఉన్నారు. సకాలంలో సమీక్ష నిర్వహించి రాష్ట్రాలకు నిరంతరం సహకరిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రికి రాష్ట్ర ఆరోగ్య, విపత్తు నిర్వహణ మంత్రులు కృతజ్ఞతలు తెలిపారు.

కేంద్రం, రాష్ట్రాల మధ్య సకాలంలో, సమర్థవంతమైన సమన్వయం ద్వారా చేసుకోవడం ద్వారా ఆశించిన ఫలితాన్ని ఇవ్వొచ్చని బిపర్‌జోయ్ తుఫానుకు సంబంధించి ఇటీవలి సన్నాహక చర్యల్లో భారత్ నిరూపించిందని డాక్టర్ మాండవీయ అన్నారు. "రాష్ట్రాలు ఆలోచనలు, నైపుణ్యం , ఉత్తమ పద్ధతులను పంచుకోవడం, వేడి సంబంధిత అనారోగ్యాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరినీ సుసంపన్నం చేయడానికి సహాయపడుతుంది" అని ఆయన అన్నారు. ప్రజలకు సకాలంలో హెచ్చరికలతో రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, వడగాల్పుల తీవ్ర ప్రభావాన్ని తగ్గించడానికి నివారణ సన్నద్ధత ఉండేలా చూడాలని ఆయన రాష్ట్రాలను కోరారు. జాతీయ కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా ఆరోగ్య కార్యాచరణ ప్రణాళికను ఇంకా తయారు చేయని రాష్ట్రాలు నిర్దిష్ట క్షేత్ర స్థాయి చర్యలను వివరిస్తూ, వాటిని సమర్థవంతంగా అమలు చేసేలా చూడాలని కేంద్ర ఆరోగ్య మంత్రి సూచించారు.

"ఐఎండీ నుంచి వచ్చే హీట్ అలర్ట్, అంచనాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిరోజూ అన్ని రాష్ట్రాలతో పంచుకుంటుంది. రాష్ట్ర అధికారులు, వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలకు హీట్ అండ్ హెల్త్ పై రాష్ట్రాలు శిక్షణా మాన్యువల్స్ రూపొందించాలి. రాష్ట్ర స్థాయి ట్రైనర్లు తమ శిక్షణ క్షేత్రస్థాయి వరకు ఉండేలా చూడాలి. వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడం, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అందించిన శిక్షణ మాన్యువల్స్ ఉపయోగించి ముందస్తు గుర్తింపు , నిర్వహణపై దృష్టి సారించడం ద్వారా వేడి అనారోగ్య సమస్యలపై కింది స్థాయి కార్మికులకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చూడటం ద్వారా ఆరోగ్య కేంద్రాల స్థాయిలో విపరీతమైన వేడిని తట్టుకునే సామర్థ్యాన్ని పెంచాలని, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ,కూల్/గ్రీన్ రూఫ్, విండో షేడింగ్, షేడ్స్ మొదలైన వాటిని అమర్చడం ద్వారా ఇన్ డోర్ వేడిని తగ్గించే చర్యలను అవలంబించాలని రాష్ట్రాలకు సూచించారు.

క్షేత్రస్థాయి నుంచి ఖచ్చితమైన తేదీ లేకపోవడం గురించి ప్రస్తావించిన శ్రీ నిత్యానంద్ రాయ్, వడగాల్పులు, మరణాలు, కేసులతో సహా క్షేత్ర స్థాయి డేటాను పంచుకోవాలని, తద్వారా పరిస్థితిని వాస్తవికంగా అంచనా వేయవచ్చునని రాష్ట్రాలకు తెలిపారు.

రాష్ట్రాలలో ఐఎండీ హెచ్చరికలు అందిన వెంటనే సకాలంలో చర్యలు తీసుకోవాల్సిన అవశ్యకతను ఆయన వివరించారు. సకాలంలో, ముందస్తుగా, నివారణ చర్యలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం వడగాలుల తీవ్ర ప్రభావాన్ని తగ్గించడంలో ఎంతగానో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రజల్లో సమాచార, అవగాహన కార్యక్రమాలను పెంచాలని సహాయ మంత్రి (హెచ్ ఎఫ్ డబ్ల్యు) డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ రాష్ట్రాలను కోరారు. వడగాలుల దుష్ప్రభావాలను పరిష్కరించడానికి రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికల అమలును క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని ఆమె రాష్ట్రాలను కోరారు.

వడగాల్పుల పరిస్థితిపై రాష్ట్రాలకు క్రమం తప్పకుండా సలహాలు ఇవ్వాలని హెచ్ ఎఫ్ డబ్ల్యు సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్ పి బఘేల్ స్పష్టం చేశారు.

మొత్తం ఎమర్జెన్సీ ఓపీడీ, అనుమానిత, ధృవీకరించిన హీట్ స్ట్రోక్ కేసులు, మరణాల గమనాన్ని కవర్ చేయడం; ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ (ఐహెచ్ ఐపీ) పోర్టల్ ప్రకారం వారి రిపోర్టింగ్ సహా భారతదేశంలో మొత్తం వడ దెబ్బ కేసులు, మరణాలు , ఏడు ప్రభావిత రాష్ట్రాలలో వేడి సంబంధిత అనారోగ్యాల సమగ్ర స్థితి, విశ్లేషణను ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు సమర్పించారు.

2021 జూలైలో విడుదల చేసిన వేడి సంబంధిత అనారోగ్య సమస్యలపై జాతీయ కార్యాచరణ ప్రణాళిక లో వడదెబ్బ కేసులు , మరణాలపై నిఘా కోసం ఎస్ఓపిలు; వేసవి సీజన్ కు ముందు , సకాలంలో సన్నద్ధత ప్రణాళిక, బలహీన వర్గాలలో హీట్ రిలేటెడ్ ఇల్ నెస్ (హెచ్ ఆర్ ఐ)పై ప్రత్యేక దృష్టి సారించడం సహా వడగాల్పులు, వేడి సంబంధిత అనారోగ్యాలు, ప్రాథమిక స్థాయి నుంచి తృతీయ స్థాయి వరకు వాటి నిర్వహణ వల్ల ఎదురయ్యే సవాళ్లను వివరించారు.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జారీ చేసిన రెండు సలహాలను కూడా రాష్ట్రాలకు గుర్తు చేశారు. వడదెబ్బ ప్రభావాన్ని పరిష్కరించడానికి , కేసుల నిర్వహణకు ఆరోగ్య సౌకర్యాలను సమర్థవంతంగా సిద్ధం చేయడానికి వేడి సంబంధిత అనారోగ్యాలపై జాతీయ కార్యాచరణ ప్రణాళికను పాటించాలని రాష్ట్రాలను కోరుతూ కేంద్ర ఆరోగ్య కార్యదర్శి 2023 ఫిబ్రవరి 28 న అన్ని ప్రధాన కార్యదర్శులకు అడ్వైజరీ జారీ చేశారు.

ప్రజలకు అవసరమైన మందులు, ఇంట్రావీనస్ ఫ్లూయిడ్స్, ఐస్ ప్యాక్ లు, ఓఆర్ఎస్, తాగునీరు, ఐఈసీ యాక్టివిటీ పరంగా ఆరోగ్య సదుపాయాల సన్నద్ధతను సమీక్షించాలని రాష్ట్రాలకు సూచించింది.

సాధారణ ప్రజలతో పాటు బలహీన ప్రజలు పాటించాల్సినవి, చేయకూడని వాటిపై విస్తృత అవగాహన కల్పిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రెండో సలహాను జారీ చేసింది. దీన్ని టెంప్లేట్ గా ఉపయోగించి ప్రాంతీయ భాషల్లోకి అనువదించాలని, వర్క్ ప్లేస్ సన్నద్ధత గైడెన్స్ కోసం యజమానులకువన్ వీసీసీ హెచ్ హెచ్ అడ్వైజరీని అనుసరించాలని రాష్ట్రాలకు సూచించింది.

ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఆరోగ్య మంత్రిత్వ శాఖ) శ్రీ సుధాంష్ పంత్, ఐసిఎంఆర్ డిజి డాక్టర్ రాజీవ్ బహల్, శ్రీ లవ్ అగర్వాల్, ఎఎస్ (ఆరోగ్య మంత్రిత్వ శాఖ),

ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్, ఐఎండి డిజి డాక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర, న్యూఢిల్లీ ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో చేర్చొద్దు

- బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం

హైదరాబాద్, జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : దేశ వ్యాప్తంగా 80 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని జాతీయ కమిషన్ వెనక్కి తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. దేశంలోని బీసీలకు జాతీయ బీసీ కమిషన్ తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జాబితాలో ఉండి, కేంద్ర జాబితాలో లేని కులాలను కలిపితే ఎవరికీ, ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదే జరిగితే బీసీల ఆగ్రహాన్ని బిజెపి ప్రభుత్వం త్వరలోనే చూస్తుందని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా బీసీలకు ఎలాంటి పథకాలు అమలులో లేవన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు కేవలం రూ.2 వేల కోట్లు కేటాయించడం బీసీలపై కేంద్రానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమని మండిపడ్డారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే కులగణన చేపట్టాలని గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

కృషి భవన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం- 2023 వేడుకలు

న్యూఢిల్లీ, జూన్ 22:భారత ప్రభుత్వ పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ పరిధిలోని పశు సంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య విభాగం వారు అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై) -2023 వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ శాఖకు చెందిన అన్ని కార్యాలయాలు, స్వయంప్రతిపత్త సంస్థలలో దీనిని నిర్వహించారు. న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో జరిగిన ఐడీవై- 2023 కార్యక్రమంలో పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ కూడా ఐడీవై-2023ని న్యూఢిల్లీలోని చంద్రలోక్ బిల్డింగ్‌లోని విస్తరణ కార్యాలయంలో దీనిని నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడీవై)-2023 కార్యక్రమాలను నిర్వహించాలని ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. 'యోగా ఫర్ వసుధైక కుటుంబం' ఇతివృత్తంతో దీనిని నిర్వహించారు. ఆరోగ్యం, శ్రేయస్సుకు దీనిని ఒక భారీ ఉద్యమంగా ఐడీవై-2023 నిర్వహించారు. ఈ కార్యకలాపాలలోకి మరింత ఎక్కువ మందిని తీసుకుంటావాలని డిపార్ట్‌మెంట్ లక్ష్యంగా పెట్టుకుంది.

పటాన్‌చెరులో రూ.200 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్: హరీష్‌రావు

సంగారెడ్డి జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పరిపాలన విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆచరిస్తుంటే, దేశం అనుసరిస్తున్నదని మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరులో జరిగిన సీఎం కేసీఆర్ సభలో ఆయన మాట్లాడారు. దాదాపు రూ.200 కోట్ల ఖర్చుతో పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. దాంతో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం తప్పుతుందన్నారు. వచ్చే ఏడాదిలోగా ఆస్పత్రి నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పటాన్ చెరులో గల్లీగల్లీ తిరిగిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్‌కు 56 ఇంచుల ఛాతీ లేదుగానీ, ఎక్కడ ఎవరితో ఎలా వ్యవహరించాలో తెలిసిన నాయకుడని కొనియాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణకు అవార్డుల పంట పండిందని చెప్పారు. అన్ని విభాగాల్లో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో పటాన్ చెరులోని పరిశ్రమల్లో పవర్ హాలిడేలు ఉండేవని, తెలంగాణ వచ్చిన తర్వాత కరెంట్ కోతలు లేవని తెలిపారు.పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకు కరెంట్ లేదని మంత్రి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇస్తామని మాట ఇచ్చి హామీని నెరవేర్చారన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలతో 4 లక్షల ఎకరాలకు నీరు వస్తుందన్నారు. జెఎఓజి ప్రాజెక్టును త్వరలోనే పూర్తిచేసి జిల్లా యువతకు ఉపాధి కలిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ చొరవతో 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంగారెడ్డిలో 81 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవుతున్నాయని చెప్పారు.

అనాథ పేద పిల్లలకు భోజనం, పుస్తకాల పంపిణి

చందా నగర్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ ,హెల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యం లో షేర్ లింగంపల్లి చందా నగర్ లో అనాథ, పేద పిల్లలకు భోజనం,నోట్ బుక్స్ పంపిణి చేసారు. కెనడాకు చెందిన ఫైనలిస్ట్ శ్రీలత జుజారే ఆహారాన్ని స్పాన్సర్ చేయగా హెల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ కాకుమాను జ్యోతి నోట్ బుక్స్ పుస్తకాలను ప్రోవైడ్ చేసారు. ఈ సందర్భంగా హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కొమ్ము ప్రవీణ్ కుమార్, హెల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ కాకుమాను జ్యోతి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యం లో పేదలు అనాదలకు కాలనుగనగా బట్టలు, ఆహారం,నిత్యావసర వస్తువులను అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు కూడా పేదల విషయం లో లో విద్య, వైద్యం తో పాటు వారి సమస్యలను తెలియ పరచినట్లయితే తమ సంస్థలు ముందుంతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి.జగదీష్ కుమార్, పి.ఉషా రాణి, జి. జగదాంబ, పి.జ్యోష్న, బి.ప్రేమలత, కె. అన్నపూర్ణ యాదవ్, చ. శాంత కుమారి, పి.యాదమ్మ రాణి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల సంక్షేమమే ధ్యేయం

యూనియన్ రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య

- జిల్లా నూతన అధ్యక్షులుగా ధర్నా సిబాలరాజు ఏకగ్రీవం

ఖమ్మం, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): రెక్కాడితే గాని డొక్కాడని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల ఐకమత్యం సంక్షేమమే ధ్యేయంగా గత 45 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 3.5లక్షల మందిలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్టమైన అన్ని జిల్లాల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జడల అంజయ్య అన్నారు. ఖమ్మం నగరంలోని కావేరి రెస్టారెంట్లో గురువారం అన్ని మండలాల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య పాల్గొని ప్రసంగించారు.

జిల్లాలో దాదాపు 15 వేల మంది ఎలక్ట్రీషియన్ సభ్యులు ఉన్నారని వారి సంక్షేమమే ధ్యేయంగా జిల్లా కేంద్రంలో యూనియన్ కార్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రీషియన్ ప్రమాదవశాత్తు మరణిస్తే10లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్లకు పూర్తి సబ్సిడీతో లక్ష రూపాయల రుణ సౌకర్యం, డబుల్ బెడ్ రూములు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవం. జిల్లా అధ్యక్షులుగా ధర్నాసి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్కె హసీం షరీఫ్, ఉపాధ్యక్షులుగా దారా వీరబాబు, కోశాధికారిగా ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, సహాయ కార్యదర్శిగా భూతం ఉమామహేశ్వరరావుతో పాటు మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎస్.కె షరీఫ్, నాగటి గిరి, రామకృష్ణ చారి సోమయ్య, లింగమూర్తి, జూపూడి జయరాజు, కె. వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, భాస్కర్, వలసాల సురేష్, ధర్నాసి కరుణాకర్, హరి, రవి అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో అడిగేవారులేరనే బీసీలపై ప్రభుత్వ చిన్నచూపు

-బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

హైదరాబాద్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీసీలకు ఎంత అన్యాయం జరిగినా అడిగేవారే లేరనే అహంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అందుకే క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా హడావిడిగా కులవృత్తులకు అందిస్తున్న లక్ష రూపాయల సాయానికి సంభంధించిన దరఖాస్తులను హఠాత్తుగా ప్రభుత్వం నిలిపివేయిందని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.. లక్ష రూపాయల రుణాన్ని ఎన్నికల స్టంట్ గా కాకుండా ఒక సంతృప్తికరమైన ప్రణాళికతో , విధానంతో అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..బీసీ కులవృత్తులకు 100 కోట్ల కేటాయింపుతో కూడిన లక్ష రూపాయల సాయం కేవలం పదివేల మందికే చెందనుండగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మిగతా 45 లక్షల బీసీ కుటుంభాలను ప్రభుత్వం ఏ విధంగా ఆదుకోబోతుందో జవాబు చెప్పాలన్నారు.. ఆద్యంతం లోపభూయిష్టముగా కొనసాగిన ఈ పథక రూపకల్పనలో ప్రధాన బీసీ కులవృత్తులైన ముస్నూరు కాపు, ముదిరాజు , యాదవ , పద్మశాలీ, గౌడ కులాలను చేర్చక పోవడం చూస్తే కులాల మధ్య చిచ్చు పెట్టాలనే ప్రభుత్వ భావన స్పష్టంగా అర్థమవుతుందన్నారు.బీసీ బందు పేరిట కొందరు నాయకులు ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారని , ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీలను పథకాలకు పరిమితం కాకుండా అధికారంలో వాటాకై ఉద్యమించేలా కులసంఘాలు,సామాజిక సంఘాలు కార్యాచరణను రూపొందించుకోవాలని కోరారు. అధికారం అట్టడుగు, బలహీన వర్గాల చేతిలో ఉంటే వారికి అవసరమైన పథకాల రూపకల్పన,నిర్వహణ మరింత మెరుగ్గా ఉంటుందన్న విషయాన్ని కులసంఘాలు గమనించాలన్నారు.. అగ్రవర్ణ పాలకులు బీసీల మధ్య ఎన్నిచిచ్చులు పెట్టినా, బీసీలను విడగొట్టి ఓట్లు దండుకోవాలని చూసినా పసిగట్టలేని దీన పరిస్థితిలో బీసీలు లేరని, భావజాలపూర్వకంగా, సాంస్కృతికంగా, సైద్ధాంతికంగా, సామాజికంగా బీసీలంతా ఒక్క తాటి పైనే ఉన్నారని వివరించారు.. ఎన్నికలు సమీపించే వేల కేవలం బీసీలను పథకాలకు మాత్రమే పరిమి తం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తు ందని ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో 50 శాతం సీట్లను కేటాయించి సముచితం గా గౌరవిచకపోతే ఎన్నికల ఫలితాలలో శృంగభంగం తప్పద న్నారు..బీసీల ఓట్లపై అనివార్యతను ఏర్పరచడంతో బాటు బీసీలకు రానున్న ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం టికెట్ల కేటాయింపును కేటాయించేలా రాజకీయ అనివార్య తను సృష్టించే విధంగా తమ తదుపరి కార్యాచరణను ఉండబోతుందని దాసు సురేశ్ తెలిపారు.

కురుకుల్లా, బేరుండా క్రమంలో భద్రకాళి అమ్మవారు

హన్మకొండ,జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిలుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఈ రోజు ఉదయం అమ్మవారికి కాళీ క్రమాన్ని అనుసరించి కురుకుల్లామాత గాను షోడశీ క్రమాన్ని అనుసరించి భేరుండామాత గాను అలంకారం జరిపి పూజారాధనలు నిర్వహించారు. కురుకుల్లామాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుచున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేరుస్తుంది. భేరుండా మాత సకల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్చకులు ఆగమసమ్రాట్ బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈరోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో ప్రఖ్యాత జర్నలిస్ట్ ఖీఏ మెంబర్ కట్టా శేఖర్ రెడ్డి మరియు మంత్రి జగదీశ్వర్ రెడ్డి తనయుడు శ్రీ వామన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ శాంతియుత పోరాటంతో తెలంగాణ సాకారం : ప్రభుత్వ విప్ గంప

కామారెడ్డి, జూన్ 22: (నేటినిజం ప్రతినిధి): మలివిడత తెలంగాణ ఉద్యమం అహింస విధానంలో జరిగిందని, ఉద్యమ నేత కేసీఆర్ శాంతియుతంగా పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అమరవీరుల ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు.

ప్రతి ఒక్కరు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి, రాష్ట్ర ఏర్పడి 9 ఏళ్లు పూర్తి అయిన తర్వాత పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వేడుకలు ఏర్పాటుచేసి.. రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారని గంప గోవర్ధన్ చెప్పారు. జిల్లాలో దశాబ్ది వేడుకలకు ప్రజల నుంచి అపూర్వస్పందన లభించిందన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ స్వరాష్ట్రంలో రెండుసార్లు అధికారంలోకి రావడం గొప్ప విషయమని కొనియాడారు. జెడ్పీ చైర్ పర్సన్ శోభ మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో పని చేస్తున్నందుకు తనకు గర్వంగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం, అమరవీరుల త్యాగాల స్ఫూర్తిగా తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ధైర్య సాహసాలు ప్రదర్శించారని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి అమరవీరుల సంస్మరణ దినోత

కూసుమంచిలో మాజీఎంపీ పొంగులేటి పర్యటన

ఖమ్మం, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రాజుపేట బజార్, కూసుమంచి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, సర్పంచ్ లు సూర్యనారాయణ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, భీష్మాచారి, సుధీర్ రెడ్డి, దామోదర్, చాట్ల సత్యనారాయణ, వీరారెడ్డి, మల్సూర్, అభి, సుందర్ తదితరులు ఉన్నారు.

రంగారెడ్డి జిల్లా విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులుగా మల్లేష్

హైదరాబాద్ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రంగారెడ్డి జిల్లా బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు గా కుమ్మరి మల్లేష్ నియమితులైనారు. ఈమేరకు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్. కృష్ణయ్య చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొహినాబాద్ కు చెందిన మల్లేష్ విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్రని నిర్వహిస్తున్నారు. అతని విద్యార్థి ప్రతిమను గుర్తించిన ఆర్. కృష్ణయ్య అతన్ని రంగారెడ్డి జిల్లా బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు గా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసారు.అనంతరం కుమ్మరి మల్లేష్ మాట్లాడుతూ నేడు రాష్ట్రము లో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీకి100కుటుంబాలు రాజీనామా

– మాపయనం మేకలమల్లిబాబు వైపే

ఖమ్మం, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): కామేపల్లి మండలం బండిపాడు, రాయగూడం రుక్కితండా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన100కుటుంబాలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో రాజీనామా చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య బాటలో పయనిస్తామని తిరిగి కోరం కనకయ్యని ఎమ్మెల్యేగా గెలిపించుకొని మాగ్రామాలను అభివృద్ధి పరచుకుంటామని ప్రకటించారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ భర్త హరిసింగ్ ఒంటెద్దు పోకడలతో విసిగి పోయామని వాళు కేవలం వాళ్ల వ్యక్తిగత అభివృద్ధి కోసమే పాటు పడ్డారని గతంలో కోరంకనకయ్య చేసిన అభివృద్ధి తప్ప మాకు ఎవరు చేసింది ఏమీ లేదని నిలదీశారు. కామేపల్లి మండలంలో మేకల మల్లిబాబుయాదవ్ ఆధ్వర్యంలో రోజు రోజుకు రాజీనామాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం జరిగిన రాజీనామాల కార్యక్రమంలో పాల్గొన్న మల్లిబాబుయాదవ్ మాట్లాడుతూ... బంగారు తెలంగాణ లక్ష్యంగా కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం ఈనాటి వరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చేసిందేమిలేదని తండాలకు అభివృద్ధినిధులు ఇప్పటివరకు ఏమి కేటాయించలేదని కెసిఆర్ హామీలు మాటలకే తప్ప చేతలు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బానోత్ అశోక్, లకావత్ రాములు, బానోత్ దేవ్ సింగ్, బాలాజీ, బానోత్ రామ్ సింగ్, రాజు, తేజవత్ లక్క, కొప్పుల వెంకటేశ్వర్లు, ఉబ్బని రాములు, చిన్నబోయిన సత్యం, ఓరుగంటి యుగంధర్, నాకు వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, మాలోత్ దేవ్ సింగ్, బానోత్ భీముడు, జాటోత్ రామా, కానబోయిన బిక్షం, బానోత్ లచ్చిరాం, కుర్సం సతీష్, బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య, మేకపోతుల మహేష్, తొండల ముత్తయ్య, బండి లచ్చినర్సీ తదితరులు ఉన్నారు.

అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణలో ప్రగతి

– అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

తర్వాత నడవలేని పరిస్థితిలో ఉన్న మమ్మల్ని రోడ్డు మీదకు తోశారు'

బాన్సువాడ జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణలో ప్రగతి సాధ్యమైందని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున 'తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం' జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణ పరిధిలోని కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమం కోసం అమరులైన శ్యామకూర శంకర్ (సోమేశ్వరం గ్రామం), హరిబాబు (కొత్తాబాది గ్రామం) కుటుంబసభ్యులను సభావతి సన్మానించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ప్రగతి అన్నారు. ఎంతో మంది పోరాటం, బలిదానాలతో వచ్చిన తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆషామాషీగా రాలేదు. దశాబ్దాల పోరాటం, వందలాది మంది యువత బలిదానాలతో ఏర్పడింది. 1969లో జరిగిన తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని నేను లాఠీ దెబ్బలు తిన్నా. అప్పుడు ఆంధ్రా పాలకులు తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయడానికి కఠినంగా వ్యవహరించారు. ఆంధ్రా ప్రాంతం నుంచి పోలీసులను రప్పించారు. ఆనాటి కాల్పుల్లో 369 మంది యువకులు చనిపోయారు. నేనప్పుడు హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ దగ్గరగల నాగార్జున ఇంజినీరింగ్ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతున్నా. మా కాలేజీకి చెందిన ఏడుగురు విద్యార్థులం ఆందోళన చేస్తుంటే పోలీసు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో నా పక్కన నిలబడిన సహ విద్యార్థి చనిపోయాడు. నాతో సహా ఆరుగురిని పోలీసులు స్టేషన్‌లో వేసి, బట్టలు విప్పి ఎనిమిది రోజులు కొట్టారు. అంతా ఆంధ్రా పోలీసులే. పాచి పోయిన తిండి పెట్టారు. బూతులు తిట్టారు. ఇంకా కొడితే చచ్చిపోతామని ఎనిమిది రోజుల తర్వాత నడవలేని పరిస్థితిలో ఉన్న మమ్మల్ని రోడ్డు మీదకు తోశారు' అని పోచారం చెప్పారు.'ఒళ్లంతా నొప్పులతో, ఆకలితో దిక్కుతోచక తెలిసిన వారి సహాయంతో ఊరికి చేరుకున్నాం. ఆనాటి ఆంధ్రా పాలకులు అంత కఠినంగా వ్యవహరించారు. అయినా ఉద్యమం కొనసాగింది. ఉద్యమానికి మద్దతుగా ఇంజినీరింగ్ చదువు మధ్యలోనే వదిలేసి ఊరికి వచ్చి వ్యవసాయం చేసుకున్నా. నాడు ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న పరిస్థితుల్లో మర్రి చెన్నారెడ్డి లాలూచీపడి నాటి ప్రధాని ఇందిరాగాంధీకి లొంగిపోయాడు. ఆయన పెట్టిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ తరఫున గెలిచిన 11 మంది ఎంపీలు కూడా పార్టీ మారారు. అంతటితో తెలంగాణ తొలి ఉద్యమం ఆగిపోయింది. తిరిగి 2001లో కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం మొదలైంది. బషీర్ బాగ్ కాల్పుల్లో ఆరుగురు రైతులు చనిపోయిన తరువాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమం వైపు మళ్లారు. నేడు అమరవీరుల స్మారకం నిర్మించిన ప్రదేశంలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీకి చెందిన జలదృశ్యంలో కొంతమంది పెద్దలతో సమావేశం జరిపిన కేసీఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారు' స్పీకర్ తెలిపారు.'ఉద్యమంలో భాగంగా 2009లో అమరణ నిరాహారదీక్ష చేస్తున్న కేసీఆర్ చనిపోతాడని సమాచారం ఢిల్లీకి చేరింది. ఆ భయంతో తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ ప్రకటించారు. మళ్ళీ మాట వెనక్కి తీసుకున్నారు. ఈ సందర్భంలోనే విద్యార్థులు నిరాశతో ఆత్మ బలిదానాలు చేసుకోవడం మొదలైంది. తెలంగాణ బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చూస్తూ ఊరుకోలేకపోయా. తెలుగుదేశం పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నా. 2011లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, శాసనసభ్యత్వానికి రాజీనామా చేశా. మీ అందరి మద్దతు, ఆశీర్వాదంతో ఉప ఎన్నికల్లో ఖీూ పార్టీ నుంచి యాబై వేల ఓట్ల మెజారిటీతో గెలిచా. ఇప్పుడు హైదరాబాద్‌లో రూ. 150 కోట్లతో అమరవీరుల స్మారకం నిర్మించారు. ఈ రోజు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. హైదరాబాద్‌కు వచ్చే దేశ, విదేశాలకు చెందిన వారు అమరవీరుల స్మారకాన్ని సందర్శించి వారి త్యాగాల గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు' అని పోచారం పేర్కొన్నారు.'సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా పాలకులు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేశారు. ప్రభుత్వ పథకాలలో కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడ్డారు. ఒక్క బాన్సువాడ మండలంలోనే 2,728 ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించామని చెప్పి దోచుకుతిన్నారు. నాటి పాలకులు నిర్మించామని కాగితాల మీద రాసుకున్న ఇందిరమ్మ ఇళ్ళు ఎక్కడా లేవు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మేం కడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ళు అందరికీ అగుపడుతున్నాయి. వ్యవసాయ రంగంలో తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాదించింది. ధాన్యం ఉత్పత్తి 36 లక్షల టన్నుల నుండి 3 కోట్ల టన్నులకు పెరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే ఈ అభివృద్ధి సాధ్యపడింది. అమరుల త్యాగాలను స్మరించుకుని, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్‌గా ఉంచాలి. తెలంగాణ సుభిక్షంగా ఉండాలి. అప్పుడే అమరుల ఆత్మ శాంతిస్తుంది' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఅఃఃః

ఎల్లమ్మ, దుర్గమ్మ ఆలయాల నిర్మాణానికి రూ.30,000 విరాళం

రాజన్న సిరిసిల్ల, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశ మ్ ప్రతినిధి వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి, దుర్గమ్మ ఆలయాల నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి30,000 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము భాగ్య లక్ష్మి– సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చెట్టిపెల్లి నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండ్రియాల నాగరాజు, గౌడ సంఘం అధ్యక్షులు సార నర్సయ్య, చింతకుంట మల్లేశం, వార్డు సభ్యులు నేరెళ్ళ వెంకటేష్, చింత కుంటమణి గౌడ్, కోల అంజి, సార మహేష్, మధు, చింటు, వెంకటవ్వ, నవ్య భూలక్ష్మి, బొందిల మహేష్, కాశ శ్రీనివాస్, శేఖర్, నాగ రాజు, పొన్నం శ్రీధర్, భగవాన్, మహేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు శుద్ధ జల కేంద్రం ప్రారంభోత్సవం

రాజన్న సిరిసిల్ల, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని కమ్మర్ పేటగ్రామంలో శుక్రవారం ఉదయం ప్రతిమా ఫౌండేషన్ఆధ్వర్యంలో

ఉచిత శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. గ్రామ సర్పంచ్ పిట్టల లక్ష్మీ రాజారెడ్డి, పాలకవర్గం, గ్రామ పెద్దలు కోటగిరి లింగ గౌడ్, ఆడవాల లింగారెడ్డి, అడవాల గంగారాం, పుప్పాల రాంరెడ్డి, తలుకు నరేష్, గ్రామ ప్రజలు మంచి నీటి సమస్య గురించి డాక్టర్ చెన్నమనేని వికాస్ దృష్టికి తీసుకు రాగా, వారి అభ్యర్థనకు స్పందించిన ఫౌండేషన్ చైర్మన్ వికాస్ ఉచిత మంచి నీటి శుద్ధ జల కేంద్రంని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంకి ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ చెన్నమనేని వికాస్ హాజరై ప్రాంభించనున్నారు.

అమరుల త్యాగంతోనే తెలంగాణ ఆవిర్భావం-ఎమ్మెల్యే రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

దీనికి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరువీరులకు ఘన నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ

అమరుల త్యాగాల వల్లే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాదులు అమరుల త్యాగాలు మారువలేనివన్నారు.

అమర వీరుల స్మారకం త్యాగాలకు ప్రతిరూపం అన్నారు. త్యాగాలు అన్నిటిని ప్రో.జయశంకర్, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పోరాటం నడిపి రాష్ట్రాన్ని సాధించుకొన్నామని అన్నారు. రాష్ట్రం ఒక 60 సంవత్సరాల పోరాటం తర్వాత మనకు వచ్చిందన్నారు. ఎప్పుడైతే నిజాం నియంత పాలన పోయిందో 1948లో సెప్టెంబర్ 17 తేదీన స్వేచ్ఛగా హైదరాబాద్ సంస్థానంగా ఉంటుందని అనుకున్నామని, కానీ కేంద్ర ప్రభుత్వం అప్పటి తెలంగాణను మద్రాసు నుంచి బయటకు వచ్చినటువంటి ఆంధ్రతో విలీనం చేసిందన్నారు. 60 సంవత్సరాల పాటు అక్కడున్నటువంటి ఆంధ్ర వలస పాలన కింద నలిగిపోయినటువంటి విషయం గుర్తు చేశారు. ఆనాడు

గ్రామ గ్రామాన ప్రతి ఒక్క పౌరుడు కూడా ఇంటిముందటకు వచ్చి సకల జనుల సమ్మెలో వంట వార్పు చేసామని, నిరాహార దీక్షలు చేసామని అన్నారు. ప్రాణాలు అర్పించిన వాళ్లకు నివాళులర్పించుకుంటున్నమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో పోరాటల గడ్డమీద వెలసినటువంటి రాష్ట్రమని గమనించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్ల బడ్జెట్లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతూ, స్వేచ్ఛగా ముందుకు పోయేటువంటి పరిస్థితి వచ్చిందంటే అమరుల త్యాగ ఫలమేనని, ఉద్యమ నేత పోరాటం మాత్రమేనని అన్నారు. ఒకప్పుడు ఎండాకాలంలో మంచినీళ్లు త్రాగుడానికంటే దొరకని పరిస్థితి ఉండేదాని, కానీ ఇప్పుడు వేములవాడ పట్టణంలో తొమ్మిది వేల కుటుంబాలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు ఇచ్చుకుంటున్నామని అన్నారు. గుడి చెరువును మిషన్ కాకతీయ ద్వారా పూర్తిగా పూడికలు చేసి మధ్య మానేరు జలాశయం నుంచి లిఫ్ట్ పెట్టి నీరు తెచ్చుకుంటున్నామని,

గత నాలుగు సంవత్సరాలుగా గుడి చెరువు ఎండిపోతలేదన్నారు. అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత 600 గురుకుల పాఠశాలలు పెట్టి ఒక్కొక్క అబ్బాయి, అమ్మాయి మీద 1లక్ష 15 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అన్నారు.

2014లో తెలంగాణ రాకముందు తెలంగాణలో సగటు ఆదాయము 1,17,000 కోట్లు ఉంటే ఇవాళ 3లక్షల 17వేల రూపాయలకు పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగినటువంటి అభివృద్ధి అని జరిగిందా లేదా అన్న విషయాన్ని విద్యార్థులు కూడా గూగుల్లో చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కమిషనర్ అన్వేశ్, పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, గోస్కుల రవి, మల్యాల దేవయ్య, కౌన్సిలర్లు మారం కుమార్, జడల లక్ష్మి, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాసరావు, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, బింగి మహేష్ గోలి మహేష్, కో ఆప్షన్ సభ్యులు బాబున్, నాయకులు పొలస నరేందర్, రామతీర్థపు రాజు, గడ్డం హనుమాన్లు, సుధాకర్ రావు, గూడూరి మధు, భాస్కర్ రావు, వెంగల శ్రీకాంత్, నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, కొండ కనకయ్య, సలీం, ఆరే సత్యనారాయణ, పెంట బాబు, దమ్మ భాస్కర్, టైలర్ శ్రీనివాస్, కృష్ణ మూర్తి, పీర్ మహమ్మద్ తదితరులు ఉన్నారు.

నవోదయలో కేరళ మోడల్ విద్యార్థిని ప్రతిభ

రాజన్న సిరిసిల్ల, జూన్ 22 : (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ఉప్పగడ్డ వీధిలోని కేరళ మోడల్ స్కూల్ లో ఐదవ తరగతి పూర్తి చేసిన బి ఆద్య నవోదయ పరీక్షల్లో 100/ 90 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా అత్య ధిక మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆద్యను గురువా రం పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ మెమెంటో అందజేసి, శా లువాతో సత్కరించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థిని అత్యుత్తమ మార్కులతో నవోదయ సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు

ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

నవోదయలో కేరళ మోడల్ విద్యార్థిని ప్రతిభ

రాజన్న సిరిసిల్ల, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని ఉప్పగడ్డ వీధిలోని కేరళ మోడల్ స్కూల్ లో ఐదవ తరగతి పూర్తి చేసిన బి ఆద్య నవోదయ పరీక్షల్లో 100/ 90 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా అత్యధిక మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆద్యను గురువారం పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ మెమెంటో అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని అత్యుత్తమ మార్కులతో నవోదయ సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత స్థలం ఉంటే రూ.3 లక్షలు మంజూరు..

–మహిళల పేరుమీదే సాయం..
–మీకు నచ్చినట్టు.. ఇల్లు కట్టుకోవచ్చు..
–ఈ ఏడాదికి 4,00,000 ఇండ్లు కేటాయింపు
–కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఉండాలి.. 80% బడుగు బలహీన వర్గాలకే
–జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో దరఖాస్తుల ప్రక్రియ
–రెండు గదులు, టాయిలెట్ తప్పనిసరి.. రూ.12 వేల కోట్లతో పథకం
–ఇవీ గృహలక్ష్మి పథకానికి మార్గదర్శకాలు

హైదరాబాద్, జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); పేదల గృహ నిర్మాణ పథకం 'గృహలక్ష్మి'కి లైన్ క్లియరైంది. పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ఇక దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. సొంత జాగా ఉన్న పేదలకు మూడు దశల్లో రూ.3 లక్షలు (పూర్తి సబ్సిడీ) మంజూరు చేస్తారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు కేటాయించింది. సొంత జాగా ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికోసం ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,000 ఇండ్ల చొప్పున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొన్నది. మార్గదర్శకాల ప్రకారం.. ఇంటిని లబ్ధిదారు ఇష్టమొచ్చిన డిజైన్‌లో నిర్మించుకోవచ్చు. అయితే, కనీసం 2 గదులు, ఒక టాయ్‌లెట్ కచ్చితంగా ఉండాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్, జీహెచ్ఎంసీ పరిధిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఈ పథకాన్ని అమలుచేస్తారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

జిల్లా మంత్రి ఆధ్వర్యంలో ఇండ్ల మంజూరు

ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ అర్హుల జాబితాను సిద్ధం చేస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తుంది. మంజూరైన ఇండ్ల కన్నా ఎక్కువమంది దరఖాస్తుదారులు ఉంటే వెయిటింగ్ లిస్ట్‌ను రూపొందించి అనంతరం మంజూరైన ఇండ్లలో ప్రాధాన్యం కల్పిస్తారు. నిర్మాణ పురోగతిని మండల, సర్కిల్ కార్యాలయం క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తుంది. ఆమోదం తర్వాత రాష్ట్ర నోడల్ అకౌంట్ నుంచి లబ్ధిదారు బ్యాంక్ ఖాతాకు నేరుగా నిధులు బదిలీ అవుతాయి. నిర్మాణ పురోగతి, అయిన వ్యయం ఆధారంగా దశలవారీగా నిధులు మంజూరు అవుతాయి.

గృహలక్ష్మికి పోర్టల్, యాప్

గృహలక్ష్మి పథకం అమలుకోసం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ (టీఎస్‌హెచ్‌సీఎల్) ఆధ్వర్యంలో, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రత్యేకంగా పోర్టల్‌తోపాటు మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తారు. ఇండ్ల మంజూరు, బిల్లులకు సంబంధించిన ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే సాగుతుంది. ఇంటి నిర్మాణానికి సంబంధించి బేస్‌మెంట్, రూఫ్ లెవల్, అనంతరం పూర్తయ్యాక మొత్తం మూడు దశల్లో ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. బేస్‌మెంట్ స్థాయిలో రూ.లక్ష, రూఫ్ లెవల్ పూర్తయ్యాక రూ.లక్ష, నిర్మాణం పూర్తయ్యాక మిగిలిన రూ.లక్ష మంజూరు చేస్తారు. దీనికోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతాను లబ్ధిదారు పేర తెరుస్తారు. జన్‌ధన్ ఖాతాను దీనికి ఉపయోగించరు. టీఎస్‌హెచ్‌సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాష్ట్రస్థాయిలో ఈ పథకం అమలు తీరును పర్యవేక్షిస్తూ ప్రభుత్వానికి నివేదిక అందిస్తారు. పథకం అమలులో ఇబ్బందులు ఎదురైతే అవసరమైన మార్గదర్శకాలు జారీచేసే అధికారాన్ని మేనేజింగ్ డైరెక్టర్‌కు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

తెలంగాణ సాహిత్య సభల్లో పత్రసమర్పణ చేసిన భీంపల్లి శ్రీకాంత్

హైదరాబాద్, జూన్ 22::భారత జాగృతి నిర్వహించిన తెలంగాణ సాహిత్య సభల్లో పాలమూరు జిల్లాకు చెందిన పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పత్రసమర్పణ చేశారు. జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ లో జూన్ 21, 22 లలో తెలంగాణ సాహిత్య సభలను నిర్వహించారు. ఈ సాహిత్య సభల్లో భీంపల్లి శ్రీకాంత్ "తెలంగాణ నవలా సాహిత్యం (1900–1932)" అనే అంశంపైన పత్రసమర్పణ చేశారు. తెలంగాణ నవల ఆవిర్భావ, వికాసాల గురించి తెలియజేశారు. తెలంగాణ తొలి నవల "ఆశాదోషం" పాలమూరు జిల్లాలోనే పురుడు పోసుకున్నదన్నారు. తొలి తెలంగాణ మాసపత్రిక "హితబోధిని" ని తీసుకువచ్చిన బరారు శ్రీనివాస్ శర్మ నే ఆశాదోషం నవలను రచించారన్నారు. అనంతరం సభాధ్యక్షులు, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మెమెంటో, శాలువా, ప్రశంసాపత్రం లతో భీంపల్లి శ్రీకాంత్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు, గాయకులు దేశపతి శ్రీనివాస్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అయాచితం శ్రీధర్, చారిత్రక పరిశోధకులు కుర్రా జితేంద్రబాబు, ప్రముఖ కవయిత్రి అనిశెట్టి రజిత, తంగేడు పత్రిక సహసంపాదకులు డాక్టర్ కాంచనపల్లి రాజు, జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జులై 16న విశాఖ బీసీ గర్జన

విశాఖపట్టణం జూన్ 22 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); జులై 16న విశాఖ బీసీ గర్జన నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ తెలిపారు. ఈ మేరకు విశాఖలో టిటిడి చైర్మన్ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి గారితో కలిసి తేదీ ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారికి స్వర్ణకంకణ దారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన డిమాండ్లు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కేంద్రంలో సమగ్ర కులగణనలో బీసీల కుల గణన బీసీలకు క్రిమిలేయరు ఎత్తివేత బీసీ ఏట్రాసిటీ ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లపై కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

తొమ్మిదో 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' సందర్భంగా 'భారతమాల' నిర్మించిన భారత సైన్యం

న్యూఢిల్లీ, జూన్ 22:తొమ్మిదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని భారత సైన్యం ఘనంగా జరుపుకుంది. భారతదేశంలో సూర్యుడి తొలి కిరణాలు సోకే డోంగ్‌లోని తూర్పు అంచు నుంచి, 1971 యుద్ధం జరిగిన రాజస్థాన్‌లోని లాంగేవాలా ఇసుక దిబ్బల వరకు, సియాచిన్‌లోని ఎత్తైన మంచు ప్రాంతాల నుంచి నుంచి అండమాన్ ఉ నికోబార్ దీవులు సహా కన్యాకుమారిలోని దక్షిణ కొన వరకు, దేశ సరిహద్దు ప్రాంతాలన్నింటిలో యోగా నిర్వహించడం ద్వారా సైన్యం 'భారతమాల'ను ఏర్పాటు చేసింది. సైనికులు, వారి కుటుంబాలు, పిల్లలు, పౌరులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అన్ని ప్రదేశాల్లో స్థానిక ప్రజలు యోగా కార్యకలాపాలకు సహకరించారు.

న్యూదిల్లీలోని దిల్లీ కాంట్‌లో ఉన్న కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమానికి ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత్–ఆఫ్రికా భాగస్వామ్యం నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి మిషన్ కోసం ఆఫ్రికా దేశాల్లో ఉన్న భారతీయ సైన్యం, ఇతర దేశాల్లో ఉన్న శిక్షణ బృందాలు ఆయా ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించాయి.

యుగయుగాలుగా భారతీయ సంస్కృతిలో భాగంగా ఉన్న యోగా, వివిధ రూపాలతో ప్రపంచవ్యాప్తంగా ఆదరణ సంపాదించింది. యోగా ద్వారా అనారోగ్యాల నుంచి విముక్తి, వైద్య ప్రభావాలను శాస్త్రీయ సమాజం కూడా గుర్తించింది. మోహరించిన ప్రదేశంతో సంబంధం లేకుండా, యోగాను రోజువారీ కార్యకలాపాల్లో భాగం చేయడంలో భారతీయ సైన్యం ఎప్పుడూ ముందంజలో ఉంటుంది. జాతీయ స్థాయి ప్రయత్నాల్లో భాగంగా, స్థానిక ప్రజలను, ప్రత్యేకించి మారుమూల సరిహద్దు ప్రాంతాల్లో యోగా పట్ల అవగాహన పెంచడం, యోగా విస్తరణ కోసం కార్యశాలలు నిర్వహించడం వంటివి భారత సైన్యం ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంది.

"అల్ఫోర్స్" నీట్ ర్యాంకర్లను సన్మానించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కరీంనగర్,జూన్ 22: (నేటినిజం ప్రతినిధి): నీట్ – 2023 లో ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో కళాశాలలో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ డిప్యూటి రీజనల్ హెడ్ ఆత్మారామ్ విచ్చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్వాన్ సర్వత్ర పూజ్యతే అన్నారు. కష్టపడి చదివితే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చా న్నారు. నీట్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో అత్యుత్తమ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. ర్యాం కర్లను సన్మానించిన యూనియన్ బ్యాం క్ ఆఫ్ ఇండియా అధికారులను ప్రత్యే కంగా అభినంది ంచారు.ముఖ్య అతిథి ఆత్మారామ్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎలాంటి లోన్ సహాయ చేయడానికైన యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంసి ద్ధంగా ఉందన్నారు. చీఫ్ మేనేజర్ (అర్.ఏల్.పి) వి. మారుతి మాట్లాడు తూ యూని యన్ బ్యాంకు అందించే ఎ ఓడ్యుకేషనల్ లోన్ల గురించి వివరించారు.

తెలంగాణ ఏర్పడ్డాక సస్యశ్యామలమైన గ్రామాలు

–ఎమ్మెల్యే రమేష్ బాబు
–నర్సింగా పూర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రాజన్న సిరిసిల్ల, జూన్ 22:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం నర్సింగా పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ గురువారం భూమి పూజలు చేశారు. దళిత బంధు యూనిట్ ను, రు. 20 లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ బిల్డింగ్ కు, రు. 9 లక్షలతో నిర్మించే గ్రంథాలయ బిల్డింగ్ కు భూమి పూజ చేసి, రు. 5 లక్షలతో నిర్మించిన రెడ్డి శంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోరాటంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరులందరికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో వచ్చే సవాళ్లకు తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా జవాబు చెప్పాలనే విషయం మీద కసరత్తు చేస్తున్నామని అన్నారు. దళిత బంధు మొదటి విడతలో 100 యూనిట్లు వచ్చాయని, పారదర్శకంగా వాటిని నైపుణ్యం, పట్టుదల కలిగిన నిరుపేదలకు అందించామని అన్నారు. జూలై మాసంలో 1100 కొత్త దళితబంధు యూనిట్లు రాబోతున్నయని, గ్రామానికి కచ్చితంగా 10 నుంచి 15 యూనిట్లు వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్లకు కూడా మార్గదర్శకాలు వచ్చాయని, అర్హులైన అందరికీ ఇస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి

3 గ్రామాలకు ఒక క్లస్టర్ ను ఏర్పాటు చేసి, వడ్ల కొనుగోలుకు ఆలోచన చేస్తున్నారని అన్నారు. కరెంట్ పై ప్రభుత్వం 12 వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తోందని అన్నారు. ప్రజలు కూడా అభివృద్ధిపై ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సర్పంచులు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

షెడ్డులో తలదాచుకునే 90 ఏండ్ల మహిళకు రూ. లక్ష కరెంట్ బిల్లు

బెంగళూరు, జూన్ 22: కర్నాటకలో కొలువు తీరిన కాంగ్రెస్ సర్కార్‌ను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. కొప్పల్ నగరంలోని భాగ్యనగర్‌లో ఓ చిన్న షెడ్డులో తలదాచుకుంటున్న గిరిజమ్మ అనే మహిళకు ఏకంగా రూ. లక్ష కరెంట్ బిల్లు రావడం కలకలం రేపింది. గతంలో ఆమె విద్యుత్‌ను వాడుకున్నందుకు నెలకు రూ. 70 నుంచి రూ. 80 వరకూ బిల్లు వచ్చేది. బతికేందుకే ఇబ్బంది పడుతున్న వృద్ధ మహిళ భారీ మొత్తంలో కరెంటు బిల్లు రావడంతో కలత చెందుతూ సాయం చేయాలని మీడియాను ఆశ్రయించింది. ఈ ఘటనపై స్పందించిన మీడియా కర్నాటక విద్యుత్ శాఖ మంత్రి కేజే జార్జ్‌ను సంప్రదించగా మీటర్‌లో లోపంతోనే కరెంటు బిల్లు తప్పుల తడకగా వచ్చిందని, ఆమె అధిక బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మంత్రి సూచనతో గుల్బర్గా విద్యుత్ సరఫరా కంపెనీ (జెస్కం) గిరిజమ్మ షెడ్డును సందర్శించింది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్ విద్యుత్ మీటర్‌ను తనిఖీ చేసి సాంకేతిక లోపం ఉన్నట్టు నిర్ధారించారు. సిబ్బంది, బిల్లు కలెక్టర్ పొరపాట్ల కారణంగా భారీగా కరెంటు బిల్లు వచ్చిందని గుర్తించారు. ఈ బిల్లును చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు మహిళకు భరోసా ఇచ్చారు.

ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టారిఫ్ రేట్లను పెంచి అధిక విద్యుత్ బిల్లులతో ప్రజలపై భారం మోపుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గృహ లక్ష్మి పథకం కింద 200 యూనిట్లలోపు గృహ వినియోగంపై ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో అసంతృప్తిని చల్లార్చేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు విద్యుత్ టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా పరిశ్రమ సంఘాలు బంద్‌కు పిలుపు ఇచ్చాయి.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.